


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING CURE - PURE - RARE

సంపుటి : 18 సంచిక : 378 | 25-03-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00


# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం



- నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి
- తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన
- నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు



తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళ వారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

వార్త 2లో



## నగరంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**బంకుల వద్ద బారులు తీరవద్దు**

**సోషల్ మీడియా పుకార్లు నమ్మొద్దు: కమిషనర్**

హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

వార్త 2లో



## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

**కోవిడ్ తరహా సంక్షోభం**

**నేడు అఖిలపక్షంతో ప్రభుత్వం భేటీ ?**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల అంశంపై సమీక్ష నిర్వహించే నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభలో, ఇవాళ రాజ్యసభలో ఆయన ప్రసంగించారు.

## ఇవి వాహనాలపై 20 శాతం డిస్కౌంట్

**పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు**

**ముందుకు వచ్చిన మహీంద్రా తదితర కంపెనీలు**

**రవాణా మంత్రి పొన్నంప్రభాకర్**



హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు.

వార్త 2లో

## గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

**అసెంబ్లీ గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన**

రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవే ప్లకార్డులతో అసెంబ్లీకి బయల్దేరి వెళ్లారు. గ్యాస్ కొరత లేదని చెబుతూనే హోటళ్లు, చిరు వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత కారణంగా సాధారణ ప్రజానీకంతో పాటు చిరు వ్యాపారులు, హోటల్ వ్యాపారంపై ఆధారపడిన లక్షలాది మంది ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని అన్నారు.



వార్త 2లో

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

**మోడీ,అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక**

**ఢిల్లీ మెట్రో, అసెంబ్లీ లకు బాంబు బెదిరింపులు**

వార్త 2లో



2

## అసెంబ్లీ ముట్టడికి బిఆర్ఎస్ విద్యార్థుల యత్నం

## అసెంబ్లీలో బిజెపిపై మంత్రి సీతక్క ఫైర్

బిజెపిపై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనసభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచని బిజెపి.. బడా పారిశ్రామికవేత్తలకే రూ.16 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని, రైతులను విస్మరించిందని సీతక్క ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్నా నిధులు తేవడంలో విఫలమయ్యారని, కేంద్రం సహకరించకున్నా తాము ఆరు గ్యారెంటీలను, ఉచిత విద్యుత్, సన్నబియ్యం బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. టి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇప్పటికే 4.70 లక్షల మంది మహిళలు వ్యాపారాలు ప్రారంభించారని మంత్రి తెలిపారు. కేంద్రం తెచ్చిన మార్పుల వల్ల పని దినాలు తగ్గి రాష్ట్రంపై భారం పడుతోందని, చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గాంధీజీని చంపిన గాడ్సేతో సంబంధం లేదా అని ప్రశ్నిస్తూ, విభజన హామీలు నెరవేర్చకుండా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తే ఉపయోగం లేదని సీతక్క ఎద్దేవా చేశారు.

2 లో..



## ఆర్థిక వ్యవస్థకు ఇంధనమే వెన్నెముక : మోడీ

# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

### పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్

### నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి

### తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన

### నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు

**జగిత్యాల, అక్షరకలం ప్రతినిధి**



తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళ్తున్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారడామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖయానించారు. ఇప్పటికే శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లు ఓమారు జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇక ఈ భేటీ అనంతరం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ చర్చలు ఫలించలేదు. జీవన్‌రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీని అభిమానులు తొలగించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారింది.. సమస్యకు పరిష్కారం నా దగ్గర లేదు.. వారి దగ్గర కూడా లేదు. రేపు 10 గంటలకు కార్యకర్తలు అందరు భేటీ అవ్వండి. గార్డెన్‌కి రండి.. రేపు భవిష్యత్తు, పయనం ఎలా ఉంటుందో తెలియదు.. కాంగ్రెస్ పార్టీలో ఉండి స్వపక్షంతో యుద్ధం నేను చేయలేను. నేను నా నిర్ణయం రేపు ప్రకటించబోతున్న.. నా నిర్ణయం దైవ నిర్ణయంగా భావిస్తున్నా.' అని జీవన్‌రెడ్డి తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు రేపు జీవన్‌రెడ్డి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

## నగరంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

### బంకుల వద్ద బారులు తీరవద్దు

### సోషల్ మీడియా పుకార్లు నమ్మొద్దు: కమిషనర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

:హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.నగరవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు. కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బంక్‌ల వద్ద బారులు తీరవద్దని సూచించారు. సోషల్ మీడియా పుకార్లు నమ్మవద్దన్నారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

### కోవిడ్ తరహా సంక్షోభం

### నేడు అఖిలపక్షంతో ప్రభుత్వం భేటీ ?

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల అంశంపై సమీక్ష నిర్వహించే నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభలో, ఇవాళ రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. ఇరాన్ సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు లోక్‌సభలో మోదీ అన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ధీటుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కోవిడ్‌ను ఎదుర్కొన్న రీతిలో రాబోయే రోజులకు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇవాళ రాజ్యసభలో కూడా మోదీ ఈ అంశాలనే ప్రస్తావించారు. అన్ని వనరుల నుంచి గ్యాస్‌ను, క్రూడ్ ఆయిల్‌ను సమీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల తీవ్ర ఎనర్జీ సంక్షోభం ఏర్పడిందని, ఆ సంక్షోభాన్ని తట్టుకునే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. చర్చలు, దౌత్యం ద్వారా శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు. యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలని, హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేయాలని ఆయన కోరారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఒకవేళ పశ్చిమాసియా పరిస్థితులు సుదీర్ఘ కాలం కొనసాగితే అప్పుడు పరిస్థితులు భయానకంగా ఉంటాయన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వ్ ఇంధనం ఉన్నట్లు చెప్పారు. రాబోయే రోజుల ఆ సంఖ్యను 65 లక్షల మెట్రిక్ టన్నులకు చేర్చనున్నట్లు తెలిపారు. ఇంధన నౌకల తయారీ ప్రాజెక్టు కోసం సుమారు 70 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

### మోడీ,అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక

### ఢిల్లీ మెట్రో, అసెంబ్లీ లకు బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.

## గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

**హైదరాబాద్,**

రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవే ప్లకార్డులతో అసెంబ్లీకి బయల్దేరి వెళ్లారు. గ్యాస్ కొరత లేదని చెబుతూనే హోటళ్లు, చిరు వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత కారణంగా సాధారణ ప్రజానీకంతో పాటు చిరు వ్యాపారులు, హోటల్ వ్యాపారంపై ఆధారపడిన లక్షలాది మంది ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ సరఫరా సంక్షోభంపై ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభమయ్యాక ఎల్‌పీజీ సిలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద చాంతాడంత లైన్లు కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు నమ్మబలుకు తోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్రం ఆధీనంలో పెట్రోలియం శాఖ ఉందని.. తామేమీ చేయలేమని రాష్ట్ర ప్రభుత్వం అంటోందని కేటీఆర్ అన్నారు. ఫ్యూచర్‌లో గ్యాస్ సిలిండర్ల సైజ్ తగ్గిస్తారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయిని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంబోతుల కొట్లాటలో లేగలు బలైనట్లుగా సామాన్యుల పరిస్థితి ఉందని అన్నారు. యుద్ధం కారణంగా గ్యాస్ కొరత చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. కొరత లేదని కేంద్రం, సప్లయి లేదని రాష్ట్రం ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. --------

## ఇవి వాహనాలపై 20 శాతం డిస్కౌంట్

### పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు

### ముందుకు వచ్చిన మహింద్రా

### తదితర కంపెనీలు

### రవాణా మంత్రి పొన్నంప్రభాకర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్ట్రిక్స్, ఆథర్ ఎనర్జి, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిట్రైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు.15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి బిఆర్ఎస్ విద్యార్థుల యత్నం

### అడ్డుకున్న పోలీసులు..పలువురి అరెస్ట

### ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

:అసెంబ్లీ ఎదుట ఉద్రిక్తత నెలకొంది. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ నాయకులు మంగళవారం అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగాల భర్తీ చేపట్టాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఎదుట ధర్నా చేపట్టారు. దీంతో అప్రమత్తం అయిన పోలీసులు బీఆర్ఎస్వీ కార్యకర్తలను అడ్డుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని, వాహనాల్లో నాంపల్లి, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యారంగంపై సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ నాయకులు ఇవాళ అసెంబ్లీని ముట్టడించారు. ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. విద్యారంగం పై సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా గోస పుచ్చుకుంటుందని కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విడతల వారీగా బీఆర్ఎస్వీ నాయకులు అసెంబ్లీ ముట్టడికి వస్తుండటంతో వారిని అడ్డుకోవడానికి పోలీసులు రంగంలోకి దిగారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ఇవాళ బీఆర్ఎస్వీ నాయకులు అసెంబ్లీని ముట్టడించారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు మాట్లాడుతూ.. ఉద్యమాలను అణిచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదని అన్నారు. ఇది రాజ్యాంగ హక్కులను హరించడమే అని స్పష్టం చేశారు. ఇవాళ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మండిపడ్డారు. గురుకులాలను పట్టించుకోవడం లేదని.. ప్రభుత్వ బడులను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలన్న సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వారు విమర్శించారు. నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. విద్యారంగంపై సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.------

## ఆర్థిక వ్యవస్థకు ఇంధనమే వెన్నెముక : మోడీ

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభలో పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై మోడీ ప్రసంగించారు. ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోందని తెలియజేశారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకొచ్చామని, భారత్ కు వచ్చే నౌకలన్నీ హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని అన్నారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆర్థిక వ్యవస్థకు ఇంధనమే వెన్నెముక అని మోడీ కొనియాడారు. గల్ఫ్ దేశాల్లో కోటి మందికి పైగా భారత కార్మికులు పనిచేస్తున్నారని, ఇప్పుడు వారంతా యుద్ధ సంక్షోభంలో చిక్కుకున్నారని ఇది ఆందోళనకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. 3.75 లక్షల మంది భారతీయులు సురక్షితంగా వెనక్కి వచ్చారని, మన ముందు చాలా సవాళ్లు ఉన్నాయని సూచించారు. గృహావసరాలకు సంబంధించి ఎల్పిజి సరఫరాను పెంచుతున్నామని, 41 దేశాల నుంచి మనం పెట్రో ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 53 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వ్ నిల్వలు ఉన్నాయని, మనకు గల్ఫ్ నుంచి ఎక్కువగా చమురు, గ్యాస్ వస్తోందని అన్నారు. గల్ఫ్ దేశాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నామని, దేశంలో గ్యాస్, పెట్రోల్ కొరత లేదని, కావాల్సినంత గ్యాస్, పెట్రోల్ అందుబాటులో ఉంది అని అన్నారు. ఈ సభ ద్వారా మనం ప్రపంచానికి శాంతి, ఐక్యత సందేశాన్ని వినిపించాలని మోడీ కోరారు.

# ధరణి హాస్పిటల్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు



సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

మంగళవారం సంగారెడ్డిలోని ధరణి హాస్పిటల్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటి కాలంలో చాలాచోట్ల అగ్ని ప్రమాదాలు జరుగుతుండడం గమనిస్తున్నాము. గ్యాస్ సిలిండర్ విషయంలో, షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సంగారెడ్డి పట్టణంలోని అగ్నిమాపక శాఖ అధికారి భిక్షపతి తగిన జాగ్రత్తలను ధరణి హాస్పిటల్ సిబ్బందికి వివరించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి అన్వేష్ రెడ్డి, ఇంచార్జ్ విద్యాసాగర్,అగ్నిమాపక సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో జిల్లాకలెక్టర్ విస్తృత పర్యటన



సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం గుమ్మడిదల మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియను పరిశీలించడంతో పాటు నల్లవల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాన్ని సందర్శించి లబ్ధిదారుతో మాట్లాడారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ముందుగా గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలు, ల్యాబ్, ఫార్మసీని పరిశీలించి అక్కడి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. రోగుల ఆరోగ్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా వైద్య సేవలు మరింత సమర్థవంతంగా, వేగవంతంగా అందించవచ్చని తెలిపారు. నెట్‌వర్క్, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యతపై ఆరా తీసి, అవసరమైన అన్ని ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తదనంతరం నల్లవల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాన్ని సందర్శించిన కలెక్టర్, లబ్ధిదారుతో మాట్లాడి ఇంటి నిర్మాణ నాణ్యత, అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరిగాయా అని ఆరా తీసి, ఇల్లు చక్కగా నిర్మించుకున్నందుకు లబ్ధిదారును అభినందించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని జీవిత ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.పిమ్మట గుమ్మడిదల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి, సిఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపైతహసిల్దార్‌తోచర్చించి వివరాలు తెలుసుకున్నారు. రెవెన్యూ శాఖ ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేలా కృషి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో తహసిల్దార్ పరమేశ్వర్, నల్లవల్లి సర్పంచ్ రాణి సురేష్, పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన డి ఏ వి హైస్కూల్ విద్యార్థి ....

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ



నాగార్జునసాగర్ డి ఏ వి హైస్కూల్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థి దొరై సాత్విక్ రాజ్ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక. ఫిబ్రవరి 20నుంచి 23 వరకు మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ కాంపిటీషన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి బాయ్స్ టీంకు ఎంపికైనట్లుగా పాఠశాల పి ఈ టి ఏ సాయికృష్ణ తెలిపారు. మార్చి 27 నుంచి 29 వరకు ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్ నగర్ జిల్లాలోని శ్రీ ప్యారేజీ మహారాజ్ స్పోర్ట్స్ అకాడమీలో జరగనున్న 38వ జూనియర్ జాతీయస్థాయి నెట్ బాల్ ఛాంపియన్షిప్ నాలుగవ ఫాస్ట్ 5 జూనియర్ పోటీలలో తెలంగాణ జట్టు తరఫున ఆడనున్నట్లుగా తెలిపారు. నెట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ జాతీయ బాలుర జట్టుకు ఎంపికైన దొరై సాత్విక్ రాజ్ ను నాగార్జునసాగర్ జెన్కో సి ఇ వి మంగేష్ కుమార్, ఎస్ ఇ బి రఘురాం, సివిల్ ఎస్ సి డి రామకృష్ణారెడ్డి, ఈ సత్య శివకుమార్, జి ఆర్ కే ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే పవన్ కుమార్, పి ఈ టి ఏ సాయికృష్ణ, ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు అభినందించారు.

# ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం.....

– మెదక్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్....

– సీజ్ చేసిన 60 టన్నుల ఇసుకను మెదక్ సాండ్ బజార్కు తరలింపు...

మెదక్ /కొల్చారం మార్చి 24 (అక్షర కలం):-



ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఆర్ ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీస్, రెవిన్యూ సంయుక్త ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. మంగళవారం రోజున మెదక్ పసుపులేరు వాగు దగ్గర గంగమ్మ గుడి, ఎల్లమ్మ గుడి పరిసరాల ప్రాంతములో అక్రమ ఇసుక రవాణా చేసే దారిని గుర్తించి అట్టి దారిని జేసీబీ తో త్రవ్వి మరియు అక్రమంగా నిలువ చేసిన 60 టన్నుల ఇసుకని గుర్తించి అట్టి ఇసుకని తిప్పర్ల ద్వారా మెదక్ లో ఉన్న సండ్ బజార్ కు తరలించటం జరిగిందన్నారు. మెదక్ తాసిల్దార్ కార్యాలయం రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా రక్తదాన శిబిరం

## కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో 29 మంది ఎస్పీఎఫ్ పోలీసుల రక్తదానం

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ..

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ( ఎస్ పి ఎఫ్) ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 29 మంది ఎస్పీఎఫ్ పోలీసులు రక్తదానం చేశారు, రక్తదానం చేసిన పోలీసులకు మహారాజుల సేవా సంఘం సభ్యులు పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ డివి



భాస్కరరావు మాట్లాడుతూ రక్తదానం ఒక మహోన్నతమైన సేవ అని ఇది ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడటంలో సహాయపడుతుందని అన్నారు, ఇది గుండె జబ్బుల ప్రమాదం నుంచి రక్షిస్తుందని ఐరన్ స్థాయిలను క్రమబద్ధీకరించడం మరియు కొత్త రక్త కణాలు ఉత్పత్తికి ఉపయోగపడుతుంది అని అన్నారు, డ్యాం ఆర్ ఐ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు శస్త్ర చికిత్సల సమయంలో ఇది జీవనాధారం అని అన్నారు, కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సీఎంఓ డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ క్రమం తప్పకుండా రక్తదానం చేయడం ద్వారా ఆసుపత్రుల్లో రక్తం యొక్క నిలువ స్థిరంగా ఉండి అత్యవసర సమయాల్లో కొరత లేకుండా ఉంటుందని ఎంతో మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. రక్త దాతలకు పండ్లు బిస్కెట్స్ పంచిపెట్టిన మహారాజుల సేవా సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ కమాండెంట్ డివి భాస్కరరావు, డ్యామ్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసరావు, జెన్కో ఇన్స్పెక్టర్ ఎన్ఎస్ ప్రతాప్ నాయుడు, కమలా నెహ్రూ ఆసుపత్రి సీఎమ్ఓ డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ జయంత్ అభయానందన్, రక్త నిల్వకేంద్రం సిబ్బంది వీరబాబు, ఏ రాజు, దుర్గయ్య, మహారాజుల సేవా సంఘం సభ్యులు నకులరావు, బద్రి, శివ ,సతీష్ లు పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గం....

## – లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి....

## – ఎస్పీ శ్రీనివాస రావు....

మెదక్/ కొల్చారం మార్చి 24(అక్షర కలం):-



ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న వివాదాలను సులభంగా, వేగంగా పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఎస్పీ మాట్లాడుతూ క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన వివాదాలు, వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు పరస్పరం చర్చించుకుని రాజీకి రావచ్చని తెలిపారు. దీని ద్వారా కోర్టు విచారణలు, దీర్ఘకాల న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఇబ్బందులను నివారించవచ్చన్నారు. చిన్న చిన్న వివాదాలపై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవడం కంటే రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని ఆయన సూచించారు. “రాజీయే రాజమార్గం” అని పేర్కొంటూ, జుడీషియల్ శాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధుల్లో ఉన్న సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో న్యాయం లభిస్తుందని ఎస్పీ తెలిపారు.

# భూ భారతి దరఖాస్తులు పరిష్కరించడంలో తహసిల్దార్లకు చిత్తశుద్ధి అవసరం.....

## – రెవెన్యూ శాఖ అధికారులు పారదర్శక పాలన కోసం పనిచేయాలి...

## – జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....





మెదక్/ కొల్చారం మార్చి 24( అక్షర కలం):-

జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కరించడానికి తాసిల్దారులకు చిత్తశుద్ధి అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుండి భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ జాబితా తయారీ, ఇతర రెవెన్యూ సమస్యలపై గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడంలో తహసిల్దారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. రెవెన్యూ శాఖలో పారదర్శకత పాలన కోసం అధికారులందరూ పాటుపడాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలకు వెనకాడబోమని తహసీదార్లను ముక్తకంఠంతో హెచ్చరించారు. మండలాల వారీగా భూభారతి, ప్రజావాణి ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయో వాటన్నింటినీ శాశ్వతంగా పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలన్నారు. ఓటర్ జాబితా తయారీ అన్ని శాఖల సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని సొంత నిర్ణయాలకు తావు లేదన్నారు. గూగుల్ మీట్లో ఆర్డీవోలు,తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం..

## తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవం

## నందినికి మరసం అభినందన



అక్షర కలం ప్రతినిధి, సిద్దిపేట, మార్చి 24: ప్రఖ్యాత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించడం అంటే తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవం అని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు.. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిన తరువాత మొట్టమొదటి సారిగా తన పురిటి గడ్డ అయిన సిద్దిపేట కు నందిని సిధారెడ్డి మంగళవారం వచ్చారు. ఈసందర్భంగా సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, మరసం ప్రతినిధులు కె. అంజయ్య,పప్పుల రాజి రెడ్డి తోట అశోక్, నందిని భగవాన్ రెడ్డి, అలాజ్ పూర్ శ్రీనివాస్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, ప్రధాన కార్యదర్శి గంభీర్రావుపేట యాదగిరి, ఎడ్ల వెంకట్రాంరెడ్డి, మద్దుల బుచ్చి రాజం రెడ్డి,భిక్షపతి, యాదగిరి సార్..వనం సుధాకర్, బెజగాం శివయ్య తదితరులు సిద్ధారెడ్డిని ఆత్మీయంగా కలిసి సత్కరించారు.. సిద్దిపేట జిల్లా బందారం గ్రామానికి చెందిన నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం సిద్దిపేట జిల్లా కవులకు, ఉమ్మడి మెదక్ జిల్లా కవులకు, మంజీరా రచయితల సంఘానికి గర్వకారణం అని అన్నారు.. గత 50 ఏళ్లుగా సాహిత్య సృజన చేస్తున్న నందిని సిద్ధారెడ్డి తన రచనల ద్వారా సమాజం పై ప్రజల పై గొప్ప ప్రభావాన్ని చూపారని అన్నారు. తెలంగాణ భాషను, యాసను తన రచనల్లో ఎత్తిపట్టి భాషకు సాహిత్య సొబగులు అద్దాడని అన్నారు. మంజీరా రచయితల సంఘం స్థాపన ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది కొత్త రచయితలకు ప్రేరణ ఇచ్చి సాహిత్య రంగంలోకి తీసుకు వచ్చారని అన్నారు.. 1996 నుండే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి మంజీరా రచయితల సంఘం పక్షాన మద్దతు ప్రకటించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో సిధారెడ్డి కీలక పాత్ర నిర్వహించారని తెలిపారు..”నాగేటి సాల్లల్ల నా తెలంగాణ.. నా తెలంగాణ “ అనే గొప్ప పాటను, మరికొన్ని పాటలను ఉద్యమానికి అందించిన ఘనత సిధారెడ్డిది అని మరసం ప్రతినిధులు అన్నారు.. కరోనా ఉపద్రవ కాలం లో మానవ సంబంధాలు. మనిషి జీవితం చిన్నాభిన్నం అయిన సందర్భంలో నందిని సిధారెడ్డి “ అనిమేష అనే దీర్ఘ కవితా సంపుటిని వె లువరించారని ఆ కవిత్వానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించించడం గొప్ప విషయం అన్నారు.. ఈ సందర్బంగా నందిని సిధారెడ్డి ని మరసం ప్రతినిధులు ఆత్మీయంగా సత్కరించారు..

# బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి.. రాజకీయ పార్టీలకు కలెక్టర్ సూచనా

అక్షర కలం, సిద్దిపేట మార్చి 24:

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు త్వరగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కే. హేమావతి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం పై చర్చించి తగు సూచనలు చేశారు. ఓటరు నమోదు పరిక్రియలో బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్నందున ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతంగా జరగాలంటే తప్పనిసరిగా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు, ఎన్నికల బూత్ లెవెల్ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పరిశీలించవలసి ఉంటుందని 2002 ఓటర్ జాబితా 2025 ఓటర్ జాబితా సరిపోల్చుకొని ఓటర్ జాబితాలో తీసివేతలు, కొత్త ఓటర్ నమోదు కు సంబంధించిన ప్రక్రియ వేగవంతం చేయవలసి ఉన్నందున ఆయా రాజకీయ పార్టీలు త్వరగా బూతు లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని అన్నారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యర్థన మేరకు బూత్ లెవెల్ ఏజెంట్లకు, బూత్ లెవల్ అధికారులకు శాసనసభ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ఓటర్ నమోదు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ మోహన్ లాల్, బిజెపి భైరీ శంకర్, కాంగ్రెస్ అనిల్ కుమార్, ఎఐఎంఐఎం మునీర్, కలెక్టరేట్ ఎలక్షన్స్ సూపరింటిండెంట్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# గురుకులాల్లో గండీడ్ విద్యార్థుల దూసుకెళ్తున్న ప్రతిభ

## క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి

ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది. భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు.సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలిం చడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి. సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్




రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్ట వచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

## ఏవీఆర్ గ్లోబల్ స్కూల్‌కు ఘనత - - 13 మందిలో 10 మందికి సీట్లు

**గండీడ్, మార్చి 24 (అక్షరకలం):**




మండల కేంద్రంలోని ఏవీఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ మరోసారి తమ సామర్థ్యాన్ని నిరూపించారు. ప్రతిష్టాత్మకంగా భావించే గురుకులాల ప్రవేశానికి గత నెల 22న నిర్వహించిన పరీక్షకు ఈ పాఠశాల నుంచి మొత్తం 13 మంది విద్యార్థులు హాజరయ్యారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో వారిలో 10 మంది విద్యార్థులు సీట్లు సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. పోటీ తీవ్రంగా ఉన్న ఈ పరీక్షలో అధిక శాతం విజయాలు సాధించడం గండీడ్ మండల విద్యారంగానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని స్థానికులు పేర్కొంటున్నారు. చిన్న వయసులోనే పట్టుదల, కృషి, లక్ష్యసాధనతో విద్యార్థులు చూపిన ప్రతిభ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల నిరంతర శ్రమ, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి వచ్చిన ఫలితమే ఈ విజయం అని పేర్కొన్నారు. పాఠశాలలో నాణ్యమైన బోధన, ప్రత్యేక శిక్షణ, మాక్ టెస్టులు నిర్వహించడం ద్వారా విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేసినట్లు వివరించారు. గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు ఒకరినొకరు అభినందించుకుంటూ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. గ్రామస్థులు కూడా పాఠశాల విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు.

## టీబీ రహిత జిల్లాయే లక్ష్యం .....జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### సంగారెడ్డిలో అవగాహన ర్యాలీతో 100 రోజుల ముక్త్ భారత్ అభియాన్ జ2.0' ప్రారంభం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**






సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి టీబీ రహిత తెలంగాణ సాధనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపు నిచ్చారు.ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి సబ్ సెంటర్ వద్ద మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించడంతో పాటుప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 100 రోజుల 'టీ ముక్త్ భారత్ అభియాన్ జ2.0' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా దీన్ని నిర్మూలించడం సాధ్యమని తెలిపారు. "టీబీ ముక్త్ భారత్" లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాయని పేర్కొన్నారు. జిల్లాలో మే 15 వరకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో టీబీ అధికంగా ఉన్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ఇంటింటికీ సర్వేలు నిర్వహించి 14 సంవత్సరాల పైబడిన వారితో పాటు గర్భిణీలు, రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికతతో కూడిన మొబైల్ ఎక్స్-రే యంత్రాల ద్వారా వెంటనే ఫలితాలు అందజేసి, అవసరమైన వారికి తక్షణమే చికిత్స, ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, నిర్లక్ష్యం చేయకుండా పూర్తి స్థాయి చికిత్స తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని టీబీ నివారణపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వసంత్ రావు, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ అరుణకుమారి, వైద్య సిబ్బంది, కళాశాలల విద్యార్థులు, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు జరుపుతాం

### భక్తులందరికీ ప్రసాదంగా ముత్యాల తలంబ్రాలు

### ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**





రామ్ నగర్ రామ్ మందిర్ లో శ్రీరామ నవమి రోజు సీతా రాముల కళ్యాణం, దర్శనానికి క్యూ లైన్ లో నిల్చున్న వారికి తొందరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లతో పాటు క్యూ లైన్ లో వచ్చే వారందరికీ ఎండ తగలకుండా సీలింగ్ టెంట్ ఏర్పాటు చేస్తున్నాం అని పిసిసి వారికి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శ్రీరామనవమి వేడుకలకు జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ప్రతి సంవత్సరం సంగారెడ్డిలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుతాయని సంగారెడ్డి చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. సీతారాముల కళ్యాణం స్వామి వారి దర్శనానికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లలో ఉన్నవారికి నీరు, ఆహారం అందిస్తామని తెలిపారు.దర్శనం చేసుకున్న భక్తులందరికీ ముత్యాల తలంబ్రాలు అందిస్తామని శ్రీరామనవమి రోజు రామ మందిరానికి వచ్చే భక్తులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని లైన్లో వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడడానికి అందరూ కృషి చేయాలని అన్నారు.శ్రీరామ నవమి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని దర్శనం ఆలస్యం కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జగ్గారెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుని గా కంది సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్, ఉపాధ్యక్షులుగా రేజింతల్ సర్పంచ్ గడిల అశిరెడ్డి

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులు

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



సంగారెడ్డి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కంది సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన సమావేశంలో జిల్లా సర్పంచులు ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు భూమయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఎన్నిక ఏకగ్రీవం అయినట్టు ఆయన ప్రకటించారు. అలాగే ఉపాధ్యక్షులుగా సదాశివపేట మండలం రేజింతల్ సర్పంచ్ గడిల ఆశిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో సర్పంచులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు ముందుంటామని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని, ప్రభుత్వానికి సర్పంచులకు మధ్య వారధిలా వ్యవహరిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చెర్యాల సర్పంచ్ రేఖా వెంకట్ రెడ్డి, సదాశివపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, తోపుగొండ సర్పంచ్ లతా వెంకటేష్, జుల్కల్ సర్పంచ్ జుబైర్, మక్త అల్లూరు సర్పంచ్ శివ, చిద్రుప్ప సర్పంచ్ శ్రీశైలం, ఆరుట్ల సర్పంచ్ కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ దేవాలయ ఎనిమిదవ వార్షికోత్సవం


**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి లో గల ఎల్లమ్మ తల్లి దేవాలయం ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో ఆలయ 8వ వార్షికోత్సవం వేళ అమ్మవారికి మంగళవారం బోనాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. పోతిరెడ్డిపల్లి హనుమాన్ దేవాలయం నుండి రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పోతురాజుల ఆట పాటలు డోలు చప్పుల్ల మధ్య ఉత్సవం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేసారని ఆలయ కమిటీ అధ్యక్షులు కోనాపురం ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ పొన్న దశరథ్ రెడ్డి,11వ వార్డు మాజీ కౌన్సిలర్ గడ్డం తులసిరామ్, వీర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అంజగౌడ్, నరసింహ గౌడ్, వరుణ్ గౌడ్, రాజా గౌడ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# సీఎస్‌కేకు భారీ ఎదురుదెబ్బ

## ఆస్ట్రేలియా పేసర్ ఎల్లిస్ జట్టుకు దూరం

ఈ మార్చి 28న ఐపీఎల్ 2026 ప్రారంభంకానుంది. అయితే ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు సీఎస్‌కేకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బౌలర్ మొత్తం సీజన్‌కు దూరమయ్యాడు. ఐపీఎల్ 2026లో, రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్ తమ ఆరో టైటిల్‌ను గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ లక్ష్యం సీఎస్ కేకు మరింత కష్టతరం కావచ్చు. చెన్నై ఫాస్ట్ బౌలర్ నాథన్ ఎల్లిస్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఎల్లిస్ లేకపోవడం చెన్నై సూపర్ కింగ్స్‌కు పెద్ద దెబ్బ. చెన్నై తరపున చివరి ఓవర్లలో ఎల్లిస్ బాగా బౌలింగ్ చేస్తాడు. డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసిన అనుభవం కూడా ఉంది. గతంలో పంజాబ్ కింగ్స్ తరపున ఆడాడు. ఐపీఎల్ 2025 వేలంలో సీఎస్‌కే అతన్ని కొనుగోలు చేసింది. ఈ ఆస్ట్రేలియన్ బౌలర్ ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లలో ఆడటం లేదు. అతని స్థానంలో సీఎస్‌కే ఇంకా ఎవరినీ ప్రకటించలేదు. ఇక ఐపీఎల్ 2026కు ముందు సీఎస్‌కే మతిషా పతిరానాను విడుదల చేసింది. ఆ తర్వాత వేలంలో ఎల్లిస్‌ను తమ జట్టులోకి తీసుకున్నారు. సీఎస్‌కే ఫాస్ట్ బౌలింగ్‌కు నాయకత్వం వహించాల్సి ఉన్న ఎల్లిస్, గాయం కారణంగా టోర్నమెంట్ మొత్తానికి దూరమయ్యాడు. 2025లో సీఎస్కే అతడిని రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను గతంలో 2021 నుండి 2025 వరకు పంజాబ్ తరపున ఆడాడు. తన ఐపీఎల్ కెరీర్‌లో 17 మ్యాచ్‌లు ఆడి, 19 వికెట్లు పడగొట్టాడు. ఎల్లిస్ కండరాల గాయంతో బాధపడుతున్నట్లు సమాచారం. కాగా చెన్నై ఫాస్ట్ బౌలింగ్ దళాన్ని పరిశీలిస్తే, వారి విదేశీ బౌలర్లలో మాట్ హెన్రీ, జాక్ ఫౌల్క్స్ ఉన్నారు. ఇంగ్లాండ్ ఆల్-రౌండర్ జేమీ ఓవర్టన్ కూడా చెన్నై జట్టులో భాగమే. భారత పేసర్లలో ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, ముఖేష్ చౌదరి, గుర్జప్నీత్ సింగ్ ఉన్నారు. వారి ఫాస్ట్ బౌలింగ్ దళం బలంగా కనిపిస్తున్నప్పటికీ, ఎల్లిస్ నిష్క్రమణ ఒక పెద్ద దెబ్బ.



# న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన సౌతాఫ్రికా..

వెల్లింగ్టన్ వేదికగా జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు 19 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఆఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 18.5 ఓవర్లలో 145 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా బ్యాటర్ కానర్ ఎస్టర్‌హ్యూజెన్ 36 బంతుల్లో 57 పరుగులతో మెరుపు హాఫ్ సెంచరీ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కివీస్ ఓపెనర్ టిమ్ రాబిన్సన్ 32 పరుగులతో శుభారంభం ఇచ్చినప్పటికీ, మిడిల్ ఆర్డర్ విఫలం కావడంతో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో సౌతాఫ్రికా ఆటగాళ్లలో కొత్త ఉత్సాహం నెలకొంది.






# యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు..?

**ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న తమ లెఫ్టార్మ్ పేసర్ యశ్ దయాల్‌పై వేటు వేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వ్యవహారంపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.**

కానీ అతన్ని జట్టుకు దూరంగా ఉంచారనే విషయం మాత్రం స్పష్టమవుతోంది. అప్‌కమింగ్ ఐపీఎల్ 2026 సీజన్‌కు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉండగా.. యశ్ దయాల్ ఇంకా ఆర్‌సీబీ ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొనలేదు. టీమ్ బస్సుపై కూడా యశ్ దయాల్ మినహా జట్టులోని ఆటగాళ్లందరి ఫొటోలు ఉండటం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై ఐదేళ్లుగా అత్యాచారం చేస్తున్నాడని ఓ యువతి యశ్ దయాల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు విషయం వెలుగులోకి వచ్చిన కొద్ది రోజులకే మరో అమ్మాయి కూడా తనను అత్యాచారం చేశాడని పోలీసులను ఆశ్రయించింది. ఆమె వయసు 17 ఏళ్లే కావడంతో పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల నేపథ్యంలోనే యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు వేసినట్లు అర్థమవుతుంది. అతని స్థానంలో ఉమేశ్ యాదవ్‌ను తీసుకోవాలని టీమ్‌మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అయితే అతనికి కొన్ని ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయని, దాంతోనే యశ్ దయాల్‌కు ప్రత్యామ్నాయ ప్లేయర్ ఎవరా? అనేది ఆర్‌సీబీ తేల్చుకోలేకపోతుందంట.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# శంబాల దర్శకుడితో సందీప్ కిషన్ మూవీ

యువ కథానాయకుడు సందీప్ కిషన్ తన కెరీర్‌లో మరో మైలురాయి లాంటి ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఇటీవలే 'శంబాల' చిత్రంతో సూపర్ హిట్ అందుకుని ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు యుగంధర్ ముని ఇప్పుడు అదే స్థాయి భారీ కాన్సెప్ట్‌తో సందీప్ కిషన్‌ను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రం ఒక హై-వోల్టేజ్ ఫాంటసీ అడ్వెంచర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. కొన్ని యుద్ధాలు ముగియవు.. కొంతమంది రాజులు మరణించరు అనే పవర్‌ఫుల్ మరియు ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, ఇది ఒక గొప్ప చారిత్రక లేదా పురాణ సంబంధిత నేపథ్యం ఉన్న ఎపిక్ సాగా అని స్పష్టమవుతోంది. రాజశేఖర్ అన్నభిమోజు మరియు మహీధర్ రెడ్డి సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సందీప్ కిషన్ కెరీర్‌లో 33వ చిత్రంగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్, ఆయన మునుపటి సినిమాల కంటే భిన్నమైన మేకోవర్‌లో ఉండబోతోందని సమాచారం. విజువల్ వండర్‌గా తీర్చిదిద్దనున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నద్ధమవుతోంది. వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సందీప్ కిషన్, ఈ ఎపిక్ సాగాతో పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను విస్తరించుకోనున్నారు.




# పెళ్లిపీటలు ఎక్కిన పునర్నవి

తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి పునర్నవి భూపాలం తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. 'ఉయ్యాల జంపాల' సినిమాతో తెలుగు తెరపై అడుగుపెట్టిన ఈ భామ, తన అమాయకత్వం, సహజమైన నటనతో మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపు సంపాదించింది. పల్లెటూరి అమ్మాయిగా కనిపించిన ఆమె పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకుని, ఆమెను ఇండస్ట్రీకి పరిచయం చేసింది. ఆ తర్వాత పలు తెలుగు చిత్రాల్లో నటించినప్పటికీ, ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో కొంతకాలం సినిమాలకు దూరమైంది. ఈ సమయంలోనే బుల్లితెరపై 'బిగ్ బాస్ తెలుగు'లో పాల్గొని మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆమెకు మంచి గుర్తింపు లభించడంతో పాటు అభిమాన వర్గం కూడా పెరిగింది. నిజానికి సినిమాల కంటే ఈ కార్యక్రమం ద్వారానే ఆమెకు ఎక్కువ ప్రాచుర్యం లభించింది. అయితే, వచ్చిన అవకాశాలను పక్కనపెట్టి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు నిర్ణయించుకుంది పునర్నవి. లండన్‌లో చదువులు కొనసాగిస్తూ, పూర్తిగా తన విద్యపై దృష్టి పెట్టింది. అయినప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి అభిమానులతో తన అనుభవాలను పంచుకుంటూ ఉండేది.



# ఏఏ23పై భారీ అంచాలు

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లీడ్ రోల్‌లో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందనున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ23'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచే ఈ సినిమా ఇండియన్ సినీవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌కు మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనుండగా, సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ వీడియోతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు.**

బన్నీ వాస్‌తో పాటు నట్టి, శాండీ, స్వాతి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమా క్యాస్టింగ్ విషయంలో ప్రస్తుతం పలు ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ పేరు ్ర÷నైల్ అయిందని ప్రచారం జరుగుతుండగా, తాజాగా మరో స్టార్ హీరోయిన్ పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ నటి అనుష్క శర్మ కూడా ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ వార్తలు పుకార్లుగానే ఉన్నప్పటికీ, అభిమానుల్లో మాత్రం ఆసక్తి పెరుగుతోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మాల్ గ్రామంలో సివిల్ సప్లై అధికారుల మెరుపు దాడులు

### 40 గ్యాస్ సిలిండర్లు సీజ్



**అక్షరకలం దేవరకొండ**

చింతపల్లి మండలం మాల్ గ్రామంలోని హోటళ్లు, చికెన్ సెంటర్లపై సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం (ఎన్ఫోరసెమెంట్ టీం ) మంగళవారం మెరుపు దాడులు నిర్వహించింది. గృహ అవసరాలకు వినియోగించాల్సిన (డోమెస్టిక్ ) గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార అవసరాలకు వాడుతున్నారనే సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని పలు చికెన్ సెంటర్లు, హోటళ్లలో తనిఖీలు చేసిన అధికారులు, అక్రమంగా వినియోగిస్తున్న 40 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన ఈ సిలిండర్లను భద్రత నిమిత్తం స్థానిక హెచ్ పి గ్యాస్ గోదాముకు తరలించి అప్పగించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి గృహ సిలిండర్లను వ్యాపారాలకు వాడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ భారీ తనిఖీల్లో సివిల్ సప్లై విభాగం నుంచి ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు:బోడిగే అంజయ్య, ఎండి. కమాల్ పాషా, డిప్యూటీ తహసీల్దార్లు ఎస్.డి. ముబీన్, ఎ. దీపక్, ఎ. సైదులు, కుమార్ రెడ్డి, ఆర్. సైదులు.,టాస్క్ ఫోర్స్ సిబ్బంది: సైదులు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు గ్రామాల్లో, పట్టణాల్లో గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం స్పష్టం చేసింది.

# ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం: ఇరగదిండ్ల కృష్ణ



**అక్షరకలం దేవరకొండ**

సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోవడం, ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయమని దేవరకొండ నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ మండిపడ్డారు. మంగళవారం ఉదయం ఆయన అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా పోలీసులు నివాసం వద్దే అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని, పోలీసులతో ఉద్యమాలను అణిచివేయలేరని కృష్ణ విమర్శించారు. పోలీస్ స్టేషన్‌లో సుమారు గంటసేపు ఉంచి, వివరాలు మరియు ఫోటోలు సేకరించిన అనంతరం ఆయనను విడుదల చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వడ్డెరల హక్కుల సాధన కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొని పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

# అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు: బిఆర్ఎస్వీ

**అక్షరకలం దేవరకొండ**

అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణిచివేయలేరని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. మంగళవారం అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలి. ప్రజా సమస్యలను




పరిష్కరించకుండా, నిరసనకారులను అణిచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో కౌన్సిలర్ పొట్ట మధు, నేనావత్ నాగార్జున తదితరులు ఉన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# "అక్షరకలం" దినపత్రిక కథనానికి స్పందన

## తాటికొల్ పారిశుధ్య పనుల్లో వేగం

## తక్షణమే రంగంలోకి పంచాయతీ సిబ్బంది




అక్షరకలం
తాటికొల్ గ్రామంలో అధ్వాన్నంగా పారిశుధ్యం

**అక్షరకలం దేవరకొండ**

తాటికొల్ గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందంటూ అక్షరకలం దినపత్రికలో ప్రచురితమైన కథనం అధికార యంత్రాంగంలో కదలిక తెచ్చింది. "తాటికొల్ గ్రామంలో అధ్వానంగా పారిశుధ్యం" అనే శీర్షికతో ఈనెల 21న వచ్చిన వార్తపై గ్రామ పంచాయతీ కార్యదర్శి నిరంజన్ సానుకూలంగా స్పందించారు. పత్రికలో వచ్చిన వార్తను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కార్యదర్శి, మంగళవారం ఉదయమే పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. నెలల తరబడి నిలిచిపోయిన మురుగు కాలువల్లోని చెత్తను తొలగించి, నీరు సాఫీగా వెళ్లేలా చేశారు. దోమల నివారణకు గానూ గ్రామంలోని ప్రధాన వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, ఫాగింగ్ చేయించారు. రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ఈ సందర్భంగా కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ.. గ్రామస్తుల ఆరోగ్యం దృష్ట్యా పారిశుధ్యంపై రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. అక్షరకలం దినపత్రికలో వచ్చిన కథనం ద్వారా కొన్ని ప్రాంతాల్లో సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించామని తెలిపారు. ఇకపై క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు నిర్వహించేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. అక్షరకలం పత్రికలో వార్త వచ్చిన వెంటనే స్పందించి పనులు చేయించిన కార్యదర్శికి, పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కట్టాకొమ్ముతాండలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

**అక్షరకలం దేవరకొండ**



పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కట్టాకొమ్ముతాండ గ్రామ సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ అన్నారు. మంగళవారం కట్టాకొమ్ముతాండ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన మొదటి ఇందిరమ్మ ఇళ్లను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి పాండు నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు. ఇల్లు లేని నిరుపేదలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాస్,ఉప సర్పంచ్ సభావాత్ లక్ష్మి గోవింద్ నాయక్, మాజీ సర్పంచ్ శివయ్య.,సంపంగి పున్నమ్మ, 3వ వార్డు సభ్యులు సాగర్ నాయక్, నేనావత్ రాజ్ కుమార్, నేనావత్ శంకర్. సంపంగి గణేష్, రాజు, వెంకన్న, గోపాల్, అఖిల్, శంకర్ మరియు ఇతర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు అనిల్ నరేందర్ రెడ్డిని కలిసిన సర్పంచ్ మల్లేష్ గౌడ్

**అక్షరకలం దేవరకొండ**



ముఖ్యమంత్రి సలహాదారుడు మరియు రాజ్యసభ సభ్యులు శ్రీ అనిల్ నరేందర్ రెడ్డిని మోదుగుల మల్లేపల్లి గ్రామ సర్పంచ్ మల్లేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. మోదుగుల మల్లేపల్లి గ్రామంలో నిర్మించబోతున్న నూతన దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేయాలని విన్నవించారు. సర్పంచ్ విన్నపంపై రాజ్యసభ సభ్యులు సానుకూలంగా స్పందించారు. గ్రామాల్లో ఆధ్యాత్మికతతో పాటు మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేవాలయ నిర్మాణానికి మరియు గ్రామ అభివృద్ధి పనులకు తన వంతు సహకారాన్ని తప్పకుండా అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా పగడాల ప్రవీణ్ ప్రథమ వర్ధంతి (జ్ఞాపకార్థ కూటమి)

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

ప్రముఖ వక్త, పగడాల ప్రవీణ్ ప్రథమ వర్ధంతి (జ్ఞాపకార్థ కూటమి ) సమావేశం మంగళవారం భువనగిరి లోని క్రిస్టియన్ గాస్పల్ చర్చి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రెవరెన్ జాన్ జహంగీర్ లు ప్రవీణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పగడాల ప్రవీణ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పాస్టర్స్, ఆలేరు నియోజకవర్గం పాస్టర్స్, నాయకులు బట్టు ప్రేమ్ కుమార్, ఆలేరు నియోజకవర్గ ఎన్ సీ సీ అధ్యక్షులు రెవరెన్ పీటర్ బాబు, ఆలేరు పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెన్ ఇస్సాక్, ఎన్ సీ సీ ఉపాధ్యక్షులు సుంచు డేవిడ్, రెవరెన్ స్టివెన్, సెక్రటరీ రెవరెన్ జహంగీర్, ట్రెజరర్ రెవరెన్ సుధాకర్, బాలరాజు , బాలస్వామి , యాదగిరిగుట్ట ఎన్ సీ సీ మండల అధ్యక్షులు క్రీస్తు దాస్, జాన్ పాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# క్షయ రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్




**అక్షరకలం నల్గొండ**

క్షయ రహిత జిల్లా లక్ష్య సాధన కోసం ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చందంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ?జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' రెండవ దశ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు. క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే కేవలం వైద్య శాఖే కాకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్స్ గురించి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి వివరిస్తూ, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అద్భుతమైన సేవలు అందించిన వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. వారికి జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ రాహుల్, డాక్టర్ దీప, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ రవి ప్రసాద్, చందంపేట సర్పంచ్ మహ్మద్ సాదిక్, పీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ రాజేష్‌తో పాటు జిల్లా క్షయ నివారణ విభాగం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి వైద్యం అందించడమే సర్కారు లక్ష్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

**అక్షరకలం చౌటుప్పల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి)లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య మేళాను చౌటుప్పల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి,రోగులకు అందజేసే వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా గ్రామ స్థాయిలో ఇలాంటి ఆరోగ్య మేళాలు నిర్వహించడం ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఈ ఆరోగ్య మేళాలో బీపీ,షుగర్ పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తుల ందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,సిబ్బందిని చైర్ పర్సన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,కౌన్సిలర్లు కోయడ శేఖర్,బుడ్డ సురేష్,నాయకులు కేతరాజు అచ్చయ్య,ఆలే చిరంజీవి,మండల స్థాయి అధికారులు,వైద్యులు,కార్యక ర్తలు,పెద్ద ఎత్తున గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం

### నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి

### ఇన్నో యాత్రలో యువతకు పిలుపు

### ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించాలని పిలుపు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ప్రకృతి సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని జిల్లా అదనప కలెక్టర్ వై అశోక్ రెడ్డి అన్నారు.ఇన్నో యాత్ర కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాకు విచ్చేసిన విద్యార్థులు, స్టార్టప్ ర్లతో మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నో యాత్ర ద్వారా నూతన ఆలోచనలు ప్రోత్సహించేందుకు వివిధ జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం,స్టార్ట్అప్ అవకాశాలు మరియు స్వయం ఉపాధిపై మార్గం నిర్దేశం అతుందని తెలిపారు.నల్గొండ జిల్లా జిల్లాలో నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించిన తర్వాత నీటిపారుదల శాతం పెరిగి వ్యవసాయం ఎక్కువగా ఆధారపడి జీవించారని తదుపరి హరితహారం ద్వారా వరి ఆధునిక





వంగడాలు జిల్లాలో ఎక్కువ ఉపయోగించడం జరుగుతుందని ప్రస్తుతం ఆసియా ఖండంలోనే నల్గొండ జిల్లా నుంచి అత్యధిక బియ్యం సరఫరా చేయబడటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయంలో వాడుతున్న రసాయనాల వల్ల భూసారం దెబ్బ తినటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని వ్యవసాయం నుండి రసాయనలను తొలగించి జీవ రసాయనాలను ఉపయోగించి రైతులకు ప్రకృతి తో మమైకమయ్యే చిరు, తృణ, వాణిజ్య పంటలు లాంటి ఆధునిక వ్యవసాయం చేసేలా యువత సృజనాత్మక ఆలోచనలను అందించాలని కోరారు. రైతులు పండించే పంటలను ఎక్కువ రోజులు నిల్వ ఉండెలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడంలో పాటు, రైతులు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెటింగ్ అవకాశాలపై యువత నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని సూచించారు.తదుపరి సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం అంజలిపురం గ్రామానికి చెందిన స్టార్టపర్ అశోక్ రూపొందించిన ఎనిమిది రకాల టూల్స్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నా యని ఇప్పటికే మూడు వేల మంది రైతులు వాటిని ఉపయోగిస్తున్నారని చదువులో మధ్యలో ఆగిపోయి వ్యవసాయంలో యాంత్రికరణ పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి రైతులకు ఉపయోగపడే యంత్రాలను రూపొందిస్తున్నామని, అట్టి యంత్రాలపై అమెరికాలో ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డీ ఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ ఏపీడి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తమ శాఖలకు సంబంధించి రైతులకు, మహిళా సంఘాలకు, ప్రజలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు చేకూర్చే వాటిపై యువత శ్రద్ధ పెట్టి నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈడిఎం దుర్గారావు,ఇనోయాత్ర నిర్వాహకులు యాని, ఇనోయాత్ర విద్యార్థులు స్టార్టపర్లు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాబ్ మేళా

- 100 మందికి పైగా నిరుద్యోగ యువత హాజరు
- ఎం.ఎస్.ఎన్ లాబొరేటరీస్‌లో ఉద్యోగ అవకాశాలు

అక్షరకలం దేవరకొండ

స్థానిక ఎం.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మంగళవారం భారీ జాబ్ మేళా నిర్వహించారు. తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (ౡఖజ) సహకారంతో ప్రముఖ ఫార్మా సంస్థ 'ఎం.ఎస్.ఎన్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్' లో 'ప్రొడక్షన్ ట్రైనీ' పోస్టుల భర్తీ కోసం ఈ నియామక ప్రక్రియను చేపట్టారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదువుతో పాటు ఉపాధి అవకాశాలను దగ్గర చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ మేళాకు దేవరకొండ డివిజన్ పరిసర ప్రాంతాల నుండి 100 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు ఉత్సాహంగా



పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్ఐసి దేవరకొండ సీనియర్ మేనేజర్ రాము చౌహాన్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎం.ఎస్.ఎన్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరిచిన వారి జాబితాను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, టీఎస్ కేసి కోఆర్డినేటర్ సి. లింగమయ్య, మెంటర్ ఆర్. శివకృష్ణ, వి. యాదయ్య, వివిధ విభాగాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొగిళ్ల, కంబాలపల్లి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ భరోసా

### క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటన

### సర్వే నంబర్ల వారీగా భూ చిక్కుల వీడుపు

### 'మోకా' సర్వేతో రైతులకు విముక్తి

### ఏప్రిల్ 15 నుండి పొగిళ్లలో భూముల రీ-సర్వే

### పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీ తీర్మానాలు తప్పనిసరి

### అంగన్‌వాడీలకు విద్యుత్ వెలుగులు

### స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

### పల్లె దవాఖానాల తనిఖీ.. రెగ్యులర్ వైద్య సేవలు అందేలా చర్యలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నల్గొండ జిల్లా, చందంపేట మండలం, పొగిళ్ల, కంబాలపల్లిల లో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులతో కలిసి పొగిళ్ల, కంబాలపల్లి గ్రామాలను సందర్శించారు. ముందుగా గ్రామంలో పర్యటించి



ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సమస్యలను గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల ను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. వంటగదిని ,పాఠశాలలో సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం, తదితర వివరాలను పరిశీలించడమే కాకుండా, తనిఖీ చేశారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాల తరగతిగదితోపాటు, తాగునీరు,కిచెన్ ఇతర పనులన్నింటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీతో తీర్మానం చేయించి అంచనాలు పంపించి పనులు చేపట్టి పూర్తి చేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఎలా చదువుతున్నారని? విద్యార్థులను ప్రశ్నించడమే కాకుండా, యూనిఫామ్ వేసుకోవాలని చెప్పి విద్యార్థులతో తెలుగు శతకాలు ,పద్యాలు చదివించారు. విద్యార్థులు మధ్యలో బడిమాని వేయకుండా చూడాలని, ఉపాధ్యాయులు రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణలో గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న భూ సమస్యల విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ పొగిళ్ల గ్రామంలో సర్వేనెంబర్ 2 లో సుమారు 1056 ఎకరాలు ఉందని, గతంలో డిఫామ్ పట్టాలు ఇవ్వడం జరిగిందని, 2023 లో ఎల్ ఆర్ యు పి అమలు సందర్భంగా కొంతమంది రైతుల భూములకు పట్టాలు రాలేదని, కొంతమంది రైతులకు ఎక్కువ భూమి రికార్డు కావడం, కొంతమందికి రికార్డు కాకపోవడం జరిగాయని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా, కంబాలపల్లి లో ఇదే విషయమై మోకా సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, అక్కడ సర్వే పూర్తయిన తర్వాత ఏప్రిల్ 15 నుండి పొగిళ్లలో భూముల సర్వే తో పాటు, మోక సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు సర్వేకు సహకరించాలని, ప్రస్తుతం ఉన్న పట్టాలు, రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి, మోకాపై ఉన్న రైతుల జాబితాను గ్రామం పంచాయతీ నోటీస్ బోర్డులో





ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం, వాటిని పరిష్కరించి, పూర్తి విచారణ నిర్వహించి భూ భారతి ద్వారా అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకోగా కంబాలపల్లి నుండి పొగిళ్ల వరకు ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులు చేయించాలని ,సబ్ స్టేషన్ మంజూరు అయిందని వెంటనే పనులు మొదలుపెట్టాలని, గ్రామ సమాఖ్య భవనం మంజూరు కాగా, వివాదాల కారణంగా నిలిచిపోయిందని, అలాగే పట్టాలతో పాటు, ఫారెస్ట్ భూములకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకుగాను ప్రభుత్వం అమలు చేసే పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, సెరికల్చర్ ,టెంట్ హౌస్, కిరాణా తదితర చిన్న చిన్న వ్యాపారులు నిర్వహించుకునేందుకు ప్రభుత్వము బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేస్తుందని, అంతేకాక శిక్షణ ఇస్తామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. తక్షణమే గ్రామ సమాఖ్య భవన నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

### పౌష్టికాహారం పై ఆరా....

ఆ తర్వాత జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. పిల్లలతో అంగన్వాడి కేంద్రం ద్వారా ఇస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీచర్ తో విద్యార్థులకు బోధించే కథలు, ఆట, పాటలు, అన్నింటిని అడగడమే కాకుండా పిల్లల కు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యుత్తు ఇస్తున్నందున తక్షణమే ఫ్యాను, లైట్లు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఆ తర్వాత పల్లె దవ ఖానాను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ రెగ్యులర్గా పల్లె దవఖానను సందర్శించాలని ఆదేశించారు. ప్రస్తుతం నర్సు వైద్య సేవలు అందిస్తున్నదని, రోగం తీవ్రతను బట్టి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం, లేదా ఆస్పత్రికి పంపించాలని ఆదేశించారు. గ్రామంలో పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ జటావత్ జయేందర్ ను, కార్యదర్శి రవిని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం, కంబాలపల్లి సర్పంచ్ గోవిందు నివసిస్తున్న రేకుల వలయం తండాను సందర్శించి అక్కడ పాఠశాలలో ఉపాధ్యాయుడు రావడం లేదని తెలుసుకొని తక్షణమే ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం కంబాలపల్లి రైతు వేదికలో రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తెలియజేయాలని కోరగా సర్వేనెంబర్ 50, 37, ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని, గడచిన పది సంవత్సరాల నుండి తమ భూములకు పట్టాలు లేవని, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గువ్వలకుంట లో టీచర్ను నియమించాలని, తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా పాస్ బుక్కులు జారీ చేసేందుకు కంబాలపల్లి లో సర్వే నంబర్ 50లో మోకా సర్వే పూర్తి చేయడం జరిగిందని ,మంగళవారం నుండి 37 సర్వేనెంబర్ లో ప్రారంభిస్తున్నామని, ఇందుకు రైతులు పూర్తిగా సహకరించాలని, అనంతరం ఒకటి నుండి 49 సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను సైతం పరిష్కరిస్తామని, ఉన్నభూమి కన్నా ఎక్కువ రికార్డు అయినందున సమస్యలు వచ్చాయని, సర్వే పూర్తయిన తర్వాత మోకాపై ఉన్న వారి వివరాలన్ని ఆధారం చేసుకుని భూభారతి ద్వారా పట్టాలిస్తామని తెలిపారు. ఫారెస్ట్ భూములు సాగు చేసుకుంటున్న రైతుల సమస్యలను తీర్చేందుకు ఇందిర జల ప్రభ కింద బోర్లు, సోలార్ విద్యుత్ వంటివి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న ఫారెస్ట్, రెవెన్యూ భూములకు



సంబంధించి జాయింట్ సర్వే నిర్వహించాలని తహసిల్దార్ శ్రీధర్ బాబును ఆదేశించారు.

### పాఠశాల తనిఖీ...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు, ప్రహరీ నిర్మాణం, తాగునీరు కిచెన్ షెడ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మీటింగ్ లో తీర్మానం చేసి అంచనాలు రూపొందించి పంపించాలని, ,నిధులు విడుదల చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు డిపిఓ శంకర్ నాయక్, డిఈఓ బిక్షపతి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఆర్డబ్ల్యూఎస్, ట్రాన్స్కో, మైనింగ్ తదితర శాఖ అధికారులు, చందంపేట తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, తదితర అధికారులతో పాటు, పొగిళ్ల, కంబాలపల్లి సర్పంచులు తదితరులు ఉన్నారు.

# మైనింగ్ నూతన పాలసీని పకడ్బందీగా అమలు చేయాలి

### ఇసుక వినియోగం

### పూర్తిగా ఆన్లైన్ లోనే జరగాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా ఆన్లైన్ ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సంబంధిత అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్, జిల్లాలో ఇసుక సరఫరా, వినియోగం, నిల్వలు, రవాణా తదితర అంశాలపై జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి మైనింగ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం మరియు ప్రభుత్వ అవసరాల కోసం అవసరమైన ఇసుకను పూర్తి గా ఆన్లైన్ విధానం లోనే బుక్ చేసుకొని, పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్ధవంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రవికుమార్, ఇరిగేషన్ యస్ ఈ రవీందర్ ,జిల్లా రవాణా అధికారి సాయి కృష్ణా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రజా సేవకుడు ప్రభుత్వ విప్ బీర్లని విమర్శిస్తే సహించేది లేదు

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి

ఆత్మకూరు (ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ను విమర్శిస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..గత పదేళ్లలో అధికారంలో లేకపోయినా రాష్ట్రంలో ఏ నాయకుడు కరోనా సమయంలో చేయలేని ప్రజా సేవా ప్రతి గ్రామంలో ఆలేరు నియోజక వర్గ వ్యాప్తంగా గడప గడపకు కూరగాయాలు, నిత్యావసర సరుకులు, మాస్కులు ,వాటర్ ప్లాంట్ లు, మంచి నీళ్ల క్యాన్లు, ఆంబులెన్సు సౌకర్యం కల్పించిన మంచి మనసున్న నాయకుడు ఆలేరు అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పట్ల అనుచితంగా విమర్శించడం సరికాదని హెచ్చరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ళ పాలనలో అరకొర నిధులతో సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యల పాలు చేసిన ఘనత బిఆర్ఎస్ పాలనది, ఆనాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అదే అప్పటి ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వద్దకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరితే లేదు అని మీరు గ్రామ పంచాయతీ తీర్మాణం ఇచ్చిన ఇవ్వకున్న తమ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు పనులు ఇస్తామని అవమానించారన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల అయిలయ్య గెలిచిన రెండు ఏళ్ళల్లో ఆత్మకూరు మండలానికి
ఇప్పుడు వరకు దీ=ా సర్పంచు లు గా గెలిచిన దగ్గర పెట్టిన పలు అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు



ఆత్మకూరు టౌన్ కు 3 కోట్ల 50 లక్షలు
పల్లెపహాడ్ కు 80 లక్షలు
లింగరాజు పల్లి కు 1.35 లక్షలు
రాఘవపురం కు 30 లక్షలు
పుల్లాయిగూడెం కు 30 లక్షలు
రహీంఖాన్ పేట కు 40 లక్షలు
ఖప్రాయిపల్లి కు 40 లక్షలు
తుక్కాపురం కు 40 లక్షలు
మొదుగుబావి గూడెం కు 10 లక్షలు కేటాయించగా ఇంకా ఇంతగా వ్యక్తిగతంగా విమర్శించడం తగదు అని అంతేగాకుండా గత ఏడాది ప్రస్తుత మండు వేసవి లో కూడా బిక్కేరు వాగు పరిసర ప్రాంత అన్నదాతల కోసం చెరువులు కుంటలు నింపిన అపర భగీరతుడు బీర్ల అయిలయ్య గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని , గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు ఇవ్వకపోగా అధికారుల తో వత్తిడులకు గురిచేసి సొంత డబ్బులతో పనులు చేయించి ఆత్మహత్యలకు గురి చేసింది బిఆర్ ఎస్ కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులు నోరు అదుపులో పెట్టుకొని ఆత్మ పరిశీలన చేసుకొని గౌరవ ప్రధంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కలిసి గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అంకితభావం తో పనిచేయాలని పని కట్టుగొని వ్యక్తి గత విమర్శలు చేస్తే మా నాయకులు కార్యకర్తలు తగిన గుణపాఠం చెపుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి,మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్ సీనియర్ నాయకులు తుమ్మల నర్సి రెడ్డి, మాజీ సర్పంచులు కొమిరెల్లి రాం రెడ్డి, సుబ్బారు వెంకటేశ్వర్లు, దయ్యాల రాజు, కోసన కిష్టయ్య, సుంకిశాల ఎల్లయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి,మాజీ ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మాజీ దేవస్థాన చైర్మన్ గుండేగాని ఐలయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల శ్రీను ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తర్ల అనిల్, చీూఖ× జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేగాని కిరణ్,పట్టణ చీూఖ× అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి చీూఖఱ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ వార్డు సభ్యులు ఎలగందుల సైదులు, బూడిది శేఖర్ నాయకులు రంగ శ్రీను,కోరే మల్లేష్,ఉగ్గే నరేష్, తవిటి వెంకటేశ్వర్లు,ఎర్ర లింగారెడ్డి,మెట్టు తిర్మల్ రెడ్డి,పాశం అనంత రెడ్డి,దిగోజు శ్రీను,ఎండి జహంగీర్,కొంగరి పరుషరాములు,ధీగోజు సురేంద్ర చారీ, ఎలిమినేటి సురేష్,గడ్డం హరీష్,రాచమల్ల ప్రసాద్,ఏనుగు అరుణ్,గంధం రాము, పైల్ల మహేష్,పాశం మణికంత,ఎలగంధుల సాయి,కందడి మధు,ధిగోజు భరత్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య



వలిగొండ: అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నర్సాపురం గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులైన కావటి నీలమ్మ ,వేల్పుల కలమ్మ కు నర్సాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య చేతుల చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ వేల్పుల మంగమ్మ,ఆరవ వార్డ్ బుంగపట్ల నరహరి, ఉపాధ్యక్షులు కూరెళ్ళ దేవేందర్, గౌరవ అధ్యక్షులు వేల్పుల యాదమల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కావటి లింగస్వామి, పీసరి వెంకటరెడ్డి మంటి పెళ్లి సుధాకర్, గండు నరేష్ కావటి రమేష్ ,ఏనుగుల ముత్యాలు, కావటి నరేష్,కావటి మత్స్యగిరి మరియు గ్రామ ప్రజలు వేల్పుల యాదయ్య,పాక రామకృష్ణ ,ఏనుగుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చర్చి పాస్టర్ కు ఆర్థిక సహాయం

## అందించిన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్



ఆత్మకూరు (ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం రామ్ నగర్ కాలనీకి చెందిన చర్చి పాస్టర్ కొండపల్లి దావీదు భార్య దీవెనమ్మ ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ దశదిన కార్యక్రమం సందర్భంగా వారి కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్,జిల్లా నాయకులు యాస ఇంద్రరెడ్డి,కోరే బిక్షపతి,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాద్,బీజేపీ జిల్లా నాయకులు బొబ్బిలి ఇంద్రారెడ్డి,బండారి సత్యనారాయణ,ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ ప్రధాన కార్యదర్శి కొండపల్లి అబ్బ సాయిలు,జాలయ్య, బంగారి,సాంబ,యాదగిరి, లక్ష్మణ్, నరసింహ,అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగ సత్యనారాయణ గౌడ్, నాతి రాజు,ఎండీ హైమద్,మజ్జిగ రాంబాబు,ఎలిమినేటి ఎలందర్,పైళ్ల ప్రశాంత్, లింగం, లోడి శ్రీనివాస్, లోడి మధు, పంజాల రాజు, బూడిద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస పనులను వేగవంతం చేయాలి

## ---జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

భువనగిరి మండల పరిధిలోని బస్వాపూర్ రిజర్వాయర్కు సంబంధించి పునరావాసం మరియు పునర్వ్యవస్థీకరణ (ఆర్ అండ్ ఆర్) ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్న బి.ఎన్. తిమ్మాపురం, లప్పానాయక్ తండాల లే అవుట్ లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి లతో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ లేఅవుట్ లో కొనసాగుతున్న మరియు పెండింగ్లో ఉన్న మౌలిక వసతుల పనులను పరిశీలించారు. ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, ఇంకా ప్రారంభించాల్సిన పనులను తక్షణమే మొదలు పెట్టాలని సంబంధిత అధికారులను కోరారు. నివసించే ప్రజలకు అవసరమైన రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలను త్వరితగతిన అందించాలన్నారు.ప్రభుత్వ భవనాల నిర్మాణంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు, వాటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవు తుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలోకి వెళ్లే మట్టి రహదారులను చదును చేసి, రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండలం తహసీల్దార్ జగన్మోహన్ ప్రసాద్తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# హిందువేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టొల్ల శ్యాం గౌడ్

అక్షర కలం బీబీనగర్



బీబీనగర్ మండలం రాఘవాపూర్ గ్రామంలో మంగళవారం హిందువేర్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువేర్ లిమిటెడ్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులనుండి రాఘవాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం అభినందనీయమన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవా పురం గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్, హిందువేర్ హెచ్ ఆర్ మేనేజర్ రమేష్, డాక్టర్ నిఖిత, గ్రామ వార్డ్ సభ్యులు తొర్పునూరి రవి గౌడ్, న్యాలపట్ల అజయ్ గౌడ్, బియ్య పాండు గౌడ్, కొమ్ము మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమారస్వామి, నాయకులు రక్తని కృష్ణ, అంబటి చంద్రయ్య, బండారి వెంకటేష్ గౌడ్, రక్తని మల్లేష్, మేకల ఆంజనేయులు, సిద్దగోని పాండు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీ లకు న్యాయవాదుల పాలాభిషేకం



అక్షరకలం నల్గొండ

తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయడం హర్షణీయమని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నాంపల్లి నరసింహ అన్నారు. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు క్యాబినెట్ లో ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు వద్ద సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఫ్లెక్సీ లకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా న్యాయవాదులు ఈ చట్టం అమలు కోసం పోరాడుతున్నారని అన్నారు.ఎట్టకేలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి ఈ చట్టం అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.ప్రజల పక్షాన న్యాయం కోసం పనిచేసే న్యాయవాదులకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుంద ని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ ఎండి అప్రోజ్ ఖాన్, న్యాయవాదులు నేతి రఘుపతి, నాంపల్లి భాగ్య, సత్తయ్య, నాగిరెడ్డి, ప్రసన్న, లెనిన్ బాబు,శంకరయ్య, దుర్గాప్రసాద్,ఆవుల ప్రేమ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరడలో పశువులకు ఉచిత టీకాలు

## నేరడ లో ఉచిత పశువైద్య శిబిరం

అక్షర కలం ; చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని పాడి రైతులు పశువైద్య శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని, తమ మూగజీవాలను ఆరోగ్యంగా కాపాడుకోవాలని చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని నేరడ గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకా కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలను ప్రతి రైతు తమ పశువులకు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పశువైద్య అధికారులు, గ్రామ కార్యదర్శి, స్థానిక నాయకులు మరియు పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమరభేరి

## సమస్యలు తీర్చాలని సిఐటియు డిమాండ్

అక్షర కలం : చిట్యాల

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేయాలని , గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్లో తలపెట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి చిట్యాల మున్సిపల్ కార్మికులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కార్మికులతో కూడిన డీసీఎం ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించార ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాన్ని తక్షణమే చెల్లించాలిబని డిమాండ్ చేశారు. ?గతంలో కార్మిక సంఘాలకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలి అని , ?పెండింగ్లో ఉన్న బిల్లులు మరియు సౌకర్యాలను కల్పించాలని కోరారు. కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్నారని, ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య , జిల్లా కమిటీ సభ్యులు మేడి శోభ, జనపాల జ్యోతి, యమున, అండాలు, ధనలక్ష్మి, వరమ్మ, కిషన్, శేఖర్, రమణ, నరేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిరాహార దీక్ష జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ



ఆత్మకూరు (ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశానుసార జిల్లా ఇన్చార్జి కూరెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఈ నెల 30 తారీఖున హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్దజరుగు నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని కరపత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమంను ఉద్దేశించి కూరెళ్ళ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలమేనిఫెస్టో ప్రకారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అంబేద్కర్ అభయస్థ పేరు మీద 12 లక్షల రూపాయలు ఇస్తానన్న మాట నిలబెట్టుకోవాలని అలాగే ఎస్సీ కార్పొరేషన్ 15,000 కోట్లు కేటాయించాలని బ్యాంకు లింకేజ్ లేకుండా నిరుద్యోగ యువతకు లోన్లుఇవ్వాలని మాదిగల అసైన్మెంట్ భూములకు పక్కపట్టా పాసుబుక్కులు మారుస్తానని చెప్పిన మాట ప్రకారం పట్టాగమార్చాలని ఈనెల 30న హైదరాబాద్ లోనీ ఇంద్ర పార్క్ వద్ద జరుగు ధర్నాకు వేలాదిగా తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వస్తుపుల ఎల్లయ్య ,మండల అధికార ప్రతినిధి బొట్ల అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి కొంగరి రామచంద్ర, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వెంకట్, యువసేన మండల అధ్యక్షుడు ఉప్పల్ నర్సయ్య, మండల కార్యదర్శి గాదె ఎల్లేష్, మేకల నరసయ్య, గజ్జెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా పుస్తక మహోత్సవం



యాదాద్రి భువనగిరి అక్షర కలం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పుస్తక మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ మాట్లాడుతూ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా గ్రంధాలయంలో ఉన్న అన్ని పుస్తకాలను క్యాటలాగ్ చేసి అందుబాటులో ఆర్డర్ లో ఉంచడం జరిగిందన్నారు. క్యాటలాగ్ చేసిన అన్ని రకాల పుస్తకాలను ప్రతి పాఠకునికి అందేవిధంగా, కాంపిటీషన్ పరంగా గాని, ఇతర అవసరాలకు గానీ, అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఒక్క పుస్తకాన్ని పాఠకులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ లైబ్రేరియన్ జంపయ్య, సిబ్బంది రుకోధర్, కావ్య , శ్రీను మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## పెద్ద మునిగల్'ను ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గంగా పునరుద్ధరించాలి

### ఆర్టీఐ సర్వీస్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు కేతావత్ బాబురామ్ నాయక్ డిమాండ్

అక్షరకలం దేవరకొండ



చారిత్రక నేపథ్యం ఉన్న పెద్ద మునిగల్ ప్రాంతాన్ని తిరిగి ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గంగా ప్రకటించాలని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1950–60 దశకాల్లో స్వతంత్ర నియోజకవర్గంగా ఉన్న పెద్ద మునిగల్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం గిరిజనులు చేసిన త్యాగాల వల్ల ఉనికి కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం దేవరకొండ, సాగర్ నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్న చందంపేట, నేరడుగొమ్ము, డిండి, పెద్ద మునిగల్ మండలాలను కలిపి నూతన నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.ఈ ప్రాంతాల్లో 65 శాతానికి పైగా గిరిజన జనాభా ఉన్నందున దీనిని తప్పనిసరిగా ఎస్టి రిజర్వ్ సీటుగా ప్రకటించాలి.భౌగోళికంగా విస్తీర్ణం ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు పాలన కోసం 80 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని, కొత్త నియోజకవర్గంతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.రాబోయే డీలిమిటేషన్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం ఈ చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.తమ రాజకీయ ఉనికిని కాపాడుకునే వరకు ఆర్టీఐ సర్వీస్ సొసైటీ తరపున పోరాటం కొనసాగిస్తామని బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 24:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో, కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని, మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు.

# జెడ్పీ సీఈఓ ఆకస్మిక తనిఖీ



ఆసుపత్రి, ఎంపీడీవో కార్యాలయాల పరిశీలన



### రికార్డులు పక్కాగా ఉండాలి

### అధికారులకు జెడ్పీ సీఈఓ శోభారాణి ఆదేశం

### ఉపాధి హామీ పనులపై సమీక్ష

అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎన్. శోభారాణి మంగళవారం నారాయణపూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఆసుపత్రిలోని వార్డులను, మెడికల్ స్టోర్ విభాగాన్ని సందర్శించిన సీఈఓ, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి, 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పాలనాపరమైన రికార్డులను తనిఖీ చేశారు. ఉపాధి హామీ పథకం సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై, పనుల పురోగతిపై చర్చించారు. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ప్రమోద్ కుమార్, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ పార్మాసిస్ట్ దుబ్బ దానమ్మ ఉద్యోగ విరమణ

యాదాద్రి భువనగిరి అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హోమియో ఆసుపత్రి లో పార్మసిస్ట్ గా సేవలందించి ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్న దుబ్బ దానమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమం మంగళవారం భువనగిరి హోమియో ఆసుపత్రి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా డైరెక్టర్లు జంపాల అంజయ్య, కొడారి వెంకటేష్ లు పార్మాసిస్ట్ దుబ్బ దానమ్మ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జంపాల అంజయ్య, కొడారి వెంకటేష్ లు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా హోమియో ఆసుపత్రిలో సేవలందించిన దుబ్బ దానమ్మ సేవలను వారు కొనియాడారు. మృదు స్వభావిగా, ఉత్తమ ఉద్యోగిగా, ఆసుపత్రి కి వచ్చే పేషెంట్ లను ఆత్మీయంగా పలకరించే దుబ్బ దానమ్మ ,ఉద్యోగ విరమణ తరువాత ఆరోగ్యంగా ఉండాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి హోమియోపతి ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంగీత, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాల భారతి, హోమియో ఆసుపత్రి సిబ్బంది, దుబ్బ దానమ్మ కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## హరీష్ రావు కృషి ఫలితమే గట్ల మల్యాల పీహెచ్ఎస్సి

### కెసిఆర్ హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం



అక్షర కలం సిద్దిపేట మార్చి 24:

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బీఆర్ఎస్వీ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగు చింటూ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు దూరదృష్టితో వాగువతల గ్రామాలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో నాడు రూ.1.43 కోట్లతో ఆరు పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించి పనులు పూర్తి చేశారని గుర్తు చేశారు.గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కట్టడాలకు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయడం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు.

## జాతీయ రహదారుల విస్తరణలో భూ సేకరణ త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 24:

జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి దరఖాస్తుల పరిష్కారం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 24:

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చి విద్యుత్ బిల్లులను తగ్గించడమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని రెడ్ కో ఆదిలాబాద్ డిఎంఎల్ శ్రీనివాస్, టిజిఎన్ పిడిసిఎల్ఎస్ఈ రాజన్న ఇతర అధికారులతో కలిసి ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పథకం అమలు చేయడం జరుగుతుందని, 1 కిలో వాట్ కు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్లకు 60 వేల రూపాయల రాయితీ కాగా, 18 వేల రూపాయల వరకు ప్రతి కిలోవాట్ కు, జిహెచ్ఎస్, ఆర్డబ్ల్యూఎ (సాధారణ సౌకర్యాలు, ఈవి చార్జింగ్) కోసం 500 కిలోవాట్ల వరకు రాయితీ అందుబాటులో ఉంటుందని, 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్తుకు 78 వేల రూపాయలు కాగా, రాయితీ మొత్తం నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సోలార్ ద్వారా నెలవారి వినియోగం, విద్యుత్ బిల్లులు, కాలుష్యం తగ్గించుకోవచ్చని, మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా డిస్కం నుంచి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు, సోలార్ కు అనుకూలమైన సొంత రూఫ్ టాప్ కలిగి గతంలో సోలార్ రాయితీ పొంది ఉండకూడదని తెలిపారు. జాతీయ పోర్టల్ ద్వారా ఒఒఒ.జూఎంబతీఖుస్త్రఘ్హుతీ.స్త్రశీజ.ఱఅ లో, అధికృత వెండర్ల ఎంపిక, దరఖాస్తు ట్రాకింగ్ చేసుకోవచ్చని, 3 కిలోవాట్ల వరకు సోలార్ వ్యవస్థకు ష్యూరిటీ అవసరంలేని వడ్డీ రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డిఈ మంచిర్యాల డి మల్లేశం, ఎడిఈ కమర్షియల్ జి మోహన్ రెడ్డి, ఎడిఈ మంచిర్యాల రూరల్ రాజశేఖర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న పార్టీ బిజెపి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 24:

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ఏకైక పార్టీ బిజెపి మాత్రమే అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. జిల్లాలోని దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో రఘునాథ్ వెరబెల్లి తన సొంత నిధులతో వేయించిను బోర్ మోటార్ ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కొరకు సొంతంగా 10 లక్షలు రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వగా, నాగసముద్ర గ్రామ ప్రజలు సర్పంచ్ గా బిజెపి అభ్యర్థి నందుర్క సుగుణ ను గెలిపించడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా మొదటి విడతగా నీటి సమస్య పరిష్కారం కొరకు సొంత నిధులతో బోరు వేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థిని సర్పంచ్ గా



గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చే బాధ్యత బిజెపి పార్టీది అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గ్రామాల అభివృద్ధి బిజెపి కేంద్ర ప్రభుత్వం నిధులతో అవుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తన సొంత నిధులు అందజేసి, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందుర్క సుగుణ, ఉప సర్పంచ్ పుదారి రమణయ్య, ఎర్రం విజేందర్, వార్డ్ సభ్యులు ు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టంపై తెలంగాణ క్యాబినెట్ ఆమోదంపై సంబరాలు చేసుకున్న న్యాయవాదులు



**అక్షర కలం సిద్ధిపేట మార్చి 24:**

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదుల రక్షణ చట్టంపై తెలంగాణ క్యాబినెట్ ఆమోదంపై సంబరాలు చేసుకున్న సిద్దిపేట న్యాయవాదులు. తెలంగాణ క్యాబినెట్ రోజున న్యాయవాద రక్షణ బిల్లు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఆమోదించిన సందర్భంగా సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నూతనంగా బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన పొన్నం అశోక్ గౌడ్ లకు కృతజ్ఞతగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తదనంతరం సిద్దిపేట బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదుల మిత్రులందరికీ మిఠాయి పంపిణీ చేసి ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకుంటూహర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా డీసీసీ లీగల్ సెల్ అధ్యక్షులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఈ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రతి న్యాయవాది సురక్షిత కోసం ఎన్నో రోజుల నుంచి ఎదురు చూస్తున్నట్టుగా తెలిపారు. ఎన్నో రోజుల నిరీక్షణ ఫలితంగా ఈరోజు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఇన్నాళ్ళ న్యాయవాదుల కల సహకారం చేసిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డీసీసీ డీజల్ చైర్మన్ పిపి జీవన్ రెడ్డి , జనరల్ సెక్రటరీ బైరి ప్రవీణ్ కుమార్ కన్వీనర్ కార్తీక్ సీనియర్ న్యాయవాదులు సాయిబాబా, గౌస్, శ్రీకాంత్, శివకుమార్, పాష, స్వాతి, రామకృష్ణ, కనకయ్య, రియాజ్, ప్రకాష్, ప్రసాద్, బాబు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి ఐదు వేలు ఆర్థిక సహాయం

**అక్షర కలం సిద్ధిపేట మార్చి 24:**



నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన సంగు ఆంజనేయులు గారు అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ వంగ రాజేశ్వర్ రెడ్డి కి తెలియజేయగా దీనిపై స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని నర్సింలు గౌడ్, బెదురు మల్లేశం, పెద్ది రాజు, శివరామ్, బాలకిషన్, సిద్ధులింగం, మహేందర్ తదితరులు కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వంగ రాజేశ్వర్ రెడ్డి సహృదయతను అభినందించారు.

# ప్రమాదం లో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన పారిశ్రామికవేత వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్ధిపేట మార్చి 24:**

సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామానికి చెందిన ఆదర్శ రైతు ఆలూరు భాస్కర్ రెడ్డి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 18.03.2026 రోజున మరణించారు. ఈ రోజు వారి నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి భాస్కర్ రెడ్డి చిత్ర పటానికి పూలు వేసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**అక్షర కలం సిద్ధిపేట మార్చి 24:**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 19మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా తేదీ. 24-మార్చి-2026 రోజున సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 19 మంది వ్యక్తులకి రూ.1,93,000/- జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇద్దరికీ కలిపి రూ. 10,000/- జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. ప్రవీణ్ కుమార్ అన్నారు.




# గోల్డ్ స్టోన్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి

## డీఈఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం

## యుఎస్ఎఫ్ఐరాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి

**అక్షర కలం సిద్ధిపేట మార్చి 24:**

ములుగు మండలం వంటిమామిడి గ్రామంలో ఉన్న గోల్డ్ స్టోన్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న అక్రమాలు, నిర్లక్ష్యాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గోల్డ్ స్టోన్ స్కూల్లో విద్యార్థుల భద్రత, ప్రాథమిక సౌకర్యాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందని ఆయన ఆరోపించారు. స్కూల్ యాజమాన్యం తగిన అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ యాజమాన్యం వ్యవహరిస్తోందని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేయడం, తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం, నిన్న తల్లిదండ్రులతో వాగ్వద్దనికి దిగారు ప్రిన్సిపల్ అకౌంటెంట్, పేరెంట్స్ ని దుర్భాషలాడుతున్నారు, ఫీజ్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి విషయాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. పదవ తరగతి సిబిఎస్సి సిలబస్ గోల్డ్ స్టోన్ లో చెప్తూ హాల్ టికెట్ లో మాత్రం మేడ్చల్ జిల్లా కి సంబంధించిన స్కూల్ పేరు ఉండటం గామనార్హం ఇలా విద్యార్థులను వాడి తల్లిదండ్రులను వేరే స్కూల్ పేరుతో తర్వాత నిర్ణయించడం వారిని మోసం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారూ ఈ నేపథ్యంలో గోల్డ్ స్టోన్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వెంటనే స్కూల్ను పరిశీలించాలని డీఈఓకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారులతో కలిసి స్కూల్పై పూర్తి స్థాయి విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలు పాటించేలా కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భద్రతే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత కావాలని, తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు నాచారం శేఖర్, గుడికందుల రవి నాయకులు హేమంత్, రంజిత్, శ్రవణ్ ఉన్నారు.



# సంతోషానికి దారి లేదు.. సంతోషంగా ఉండడమే దారి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 24**



మన జీవితం అంతా సంతోషాన్ని వెతుకుతూ గడిచిపోతుంది. సంతోషం ఎక్కడ దొరుకుతుంది? అనే ప్రశ్న ప్రతి మనిషి మనసులో ఎప్పుడో ఒకసారి తలెత్తుతుంది. కానీ వాస్తవానికి సంతోషం ఒక గమ్యం కాదు, అది ఒక జీవన దృక్పథం. సంతోషం ఒక గమ్యమా? చాలామంది సంతోషాన్ని భవిష్యత్తులో చేరాల్సిన లక్ష్యంగా భావిస్తారు. మంచి ఉద్యోగం, డబ్బు, ఇల్లు, హోదా---ఇవన్నీ వచ్చిన తర్వాతే సంతోషం వస్తుందని అనుకుంటారు. కానీ ఈ లక్ష్యాలు చేరుకున్న తర్వాత కూడా మనసులో ఖాళీగా అనిపించడం సహజం. ఎందుకంటే సంతోషం బయట పరిస్థితులపై పూర్తిగా ఆధారపడదు.

**ఆలోచనలే సంతోషాన్ని నిర్ణయిస్తాయి**

మన ఆలోచనా విధానం సంతోషానికి ప్రధాన ఆధారం. ప్రతికూల ఆలోచనలు మనసును భారంగా మారుస్తాయి. అదే సమయంలో సానుకూల దృక్పథం మనకు ప్రశాంతతను ఇస్తుంది. సమస్యలను అవకాశాలుగా చూడగలగడం సంతోషానికి దగ్గర చేస్తుంది.

**చిన్న విషయాల్లో ఆనందం**

జీవితంలో చిన్న చిన్న ఆనందాలను గుర్తించడం చాలా ముఖ్యం. కుటుంబంతో గడిపే సమయం, స్నేహితులతో నవ్వులు, మనకు ఇష్టమైన పనులు---ఇవన్నీ మన రోజును సంతోషంగా మారుస్తాయి. పెద్ద విషయాల కోసం ఎదురుచూస్తూ చిన్న ఆనందాలను మిస్ అవడం మన తప్పు.

**పోలికలు తగ్గిస్తే సంతోషం పెరుగుతుంది**

ఇతరులతో మనల్ని పోల్చుకోవడం అసంతృప్తికి దారితీస్తుంది. ప్రతి ఒక్కరి జీవితం వేరు, పరిస్థితులు వేరు. మన దగ్గర ఉన్నదానిపై కృతజ్ఞత చూపించడం మనసుకు శాంతిని ఇస్తుంది. కృతజ్ఞతే సంతోషానికి ఒక ముఖ్యమైన మూలం.

**సమస్యలు సైతం సంతోషానికి అడ్డంకి కావు**

జీవితంలో సమస్యలు తప్పవు. కానీ వాటిని ఎలా ఎదుర్కొంటామన్నదే ముఖ్యము. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని, వాటినుంచి నేర్చుకోవడం మన మనోబలాన్ని పెంచుతుంది. ఈ దృక్పథం సంతోషాన్ని నిలబెడుతుంది.

**ముగింపు**

సంతోషం దొరికే వస్తువు కాదు, అది మనం ఎంచుకునే జీవన విధానం. దాన్ని వెతకడం కంటే, సంతోషంగా ఉండడం నేర్చుకోవడం ముఖ్యం. "సంతోషానికి దారి లేదు.. సంతోషంగా ఉండడమే దారి" అనే సత్యాన్ని అర్థం చేసుకుని జీవిస్తే, జీవితం మరింత ప్రశాంతంగా, అర్థవంతంగా మారుతుంది.



(రాజలింగు మోతే అడ్వకేట్ సఖ్యత ఫ్యామిలీ కౌన్సి లింగ్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్)

# క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 24:**

క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం టిబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని తెలిపారు. 100 రోజుల పాటు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, తెమడ పరీక్ష, ఎక్స్ రే తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని గుర్తించవచ్చని, సరైన సమయంలో చికిత్స అందించినట్లయితే పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో పరీక్షలు, చికిత్స, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అయినట్లయితే వ్యాధి నివారణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. క్షయ ప్రభావిత ప్రాంతాలలో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం జరుగుతుందని, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, పోషకాహార లోపం, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను గుర్తించడం ద్వారా క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని, ప్రజలు సొంత ఆలోచనతో మందులు వినియోగించకూడదని, ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వినియోగించాలని తెలిపారు. క్షయ వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల వైద్యులు, సిబ్బంది,



ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు తప్పనిసరిగా వైద్యుల సూచన ప్రకారం మందులను వినియోగించాలని, వ్యాధి నయం అయిన తరువాత వైద్య పరీక్షల నివేదిక అనంతరం వైద్యుల సూచన మేరకు మాత్రమే మందుల వినియోగం ఆపాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు కీలు ఫౌండేషన్ ద్వారా డా రాజ్ కిరణ్ సంస్థ ద్వారా న్యూట్రిషన్ కిట్లను అందించడం జరిగిందని, ఈ కిట్లు వినియోగించడం ద్వారా వ్యాధిని ఎదుర్కొనవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిశ్చయ భూషణ్ యోజన క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు పోషణ మధ్యము చికిత్స కాలం వరకు అందించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గిన, తుమ్మిన క్షయ క్రిములు బయటకు వస్తాయని, మాస్క్ ధరించినట్లయితే నియంత్రించవచ్చని, సాధ్యమైనంత వరకు గాలి, వెలుతురు ఉన్న ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. జిల్లాలో 759 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందని, పోషకాహారం కోసం డిబిటి ద్వారా 150 మంది రోగులకు 6 వేల రూపాయల చొప్పున పోషకాహారం కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలలో వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించడం, సమయానికి మందులు అందించడం జరుగుతుందని, జిల్లాలోని రోగులకు పోషకాహారం అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధి రహిత జిల్లాగా మంచిర్యాలను తీర్చిదిద్దుదామని తెలిపారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పొన్నారం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ తో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించి నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా వివరించాలని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవి అయినందున సకాలంలో నీటిని అందించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, వైద్యాధికారులు డా అరుణ శ్రీ, డా రమేష్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిపిఓలు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య కళ్యాణానికి ముస్తాబైన హనుమయ్య,

అక్షర కలం /భద్రాచలం



భద్రాచలం ముఖద్వారంగా ఉన్న శ్రీ అభయాంజనేయస్వామివారివిగ్రహానికి రంగులు వేయించిన దాతలు.శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ నందుఉన్నశ్రీఅభయాంజనేయ స్వామి వారి విగ్రహానికి అరవై వేల రూపాయలవిలువకలిగిననాణ్యమైనరంగులన ుదాతలుయడ్లపల్లి.ఆంజనేయలు,శ్రీమతిగం గాలక్ష్మి ,కుమారులుయడ్లపల్లి.రావ ారావు,కీ.శే.యడ్లపల్లి.ఎ ెంకటేశ్వర్లరావు(పెద్దకాపు),అనపూర్ణపు ణ్యదంపతులజ్ఞాపకార్థంరంగులువేయిం చటంజరిగింది.ఈసందర్భంగా గ్రీన్ భద్రాద్రిసభ్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు హాజరై సీతారాములు నడయాడినపవిత్రభద్రాద్రికివిచ్చేయు భక్తులకు,భద్రాద్రి ముఖద్వారం నందే ఆకర్షణీయమైన అభయాంజనేయ స్వామి ఆహ్వానం పలుకుతున్నట్లు ఉన్న విగ్రహానికిరంగులువేయించటం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకమరింతఆధ్యాత్మికతపెంపొ ందుతుందని,ఇంతచక్కటికా ర్యక్రమాలనికిసహకరించినదాతలనుదుశ్శాలువతోఘణంగాసత్కరించి,ధన్యవాదాలు తెలియజేసారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్అధ్యక్షులుకమలారాజ శేఖర్,సెక్రటరీ సిద్దారెడ్డి,గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టే లలిత,ఫాస్ట్ ప్రెసిడెంట్స్ గోళ్ళ భూపతిరావు,భోణాలనాగసూ ర్యనారాయణ,కామిశెట్టికృష్ణార్జునరావు,బెల్లంకొండ రాంబాబు,అకిశెట్టి ఉమా శంకర్ నాయుడు,లాయర్ తిరుమల రావు,తంగేటి కృష్ణ, ఉప్పాడ రాం ప్రసాద్ రెడ్డి,నర్సింహాచారి,టి. నారాయణఅధ్యక్షులు,ఇండస్ట్రీయల్ ఏరియా, శ్రీమతి కుమారి,గౌతమ్, శ్రీదేవి, కృష్ణ వేణి,వాణి,గాయత్రి, కావ్యా తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే ఇసుక రీచ్ ని ప్రారంభించాలి.

## సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి. నర్సారెడ్డి,



అక్షర కలం /భద్రాచలం

ఆరేళ్లుగా భద్రాచలం పట్టణంలో ఇసుక రీచ్ లేకపోవడంతో పనులు దొరకక భవన నిర్మాణ కార్మికులు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడి నదని జిల్లామంత్రులుభద్రాచలంఅధికారులు స్పందించి వెంటనే భద్రాచలం కేంద్రంగా ఇసుక రీచ్ ని ప్రారంభించి మన ఇసుక మన వాహనం ద్వారా పట్టణ ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలనిసిపిఐ ఎంజిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలోసంతకాల సేకరణ ప్రారంభించాలన్ననినాదంతో భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సభలోఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఇసుక కొరతతో భద్రాచలం పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలన్న పేదవాడికి మోయలేని భారంగా మారిశీ దని అన్నారు. ప్రభుత్వశీ చేపట్టిన పనులకు కూడా ఇసుక దొరకని పరిస్థితి ఏర్పడిన భద్రాచలం ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని నర్సారెడ్డి అన్నారు. ఓ పక్క చర్ల వెంకటాపురం నుండి వచ్చే ఇసుక లారీలతో భద్రాచలం పట్టణంలోని ప్రధాన రహదా రూలన్ని ధ్వంసం అయిపోతు న్నాయని పట్టణ ప్రజలకు మాత్రం ఇసుక అందని ద్రాక్షలా మిగిలిపోతుందని నరసారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణానికి ఆరు సంవత్సరాలుగా ఇసుక రీచ్ రాకపోవటానికి గల కారణాలు ప్రజలకు ప్రజాప్రతినిధులు వివరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లో ఉన్న నాలుగు వర్గాలు వారి వారి పలుకుబడితో ఇసుక సొసైటీలను రిజిస్ట్రేషన్ చేయటమే భద్రాచలానికి ఇసుక రీచ్ రాకపోవడానికి ప్రధాన కారణమని పలువురు అధికారులు ఆరోపిస్తున్నారని నర్సారెడ్డి అన్నారు. పేదవాడికి ఇసుక అందుబాటులో లేక చిన్నాచితక నిర్మాణాలు ఆగిపోతాయని ఆ ఫలితంగా భవన నిర్మాణ కార్మికులు వేరే ప్రాంతాలకు వలసలు వెళ్ళిపోతున్నారని ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ పెద్దలు స్పందించి వెంటనే భద్రాచలం కేంద్రాన్ని ప్రారంభించాలని నర్సారెడ్డి కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలు పట్టణ ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తామని అన్నారని గుర్తు చేశారు.ఇప్పుడు గ్రామపంచాయతీ పనులకే ఇసుక దొరకగా పోలీస్ అధికారులతో సైతం ప్రజా ప్రతినిధులు వాదనకు దిగే పరిస్థితి వచ్చిందంటే ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉండదని గ్రామపంచాయతీ వెంటనే ఉచిత ఇసుకపై తీర్మానం చేసి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇసుక ర్యాంపును ప్రారంభించాలని లేనిపక్షంలో సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని నర్సారెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ కమిటీ సభ్యులు నకిరీకంటి నాగరాజు,చుక్క మాధవరావు, సిఐటియు భవన నిర్మాణ కార్మికులు అమలాపురం శ్రీను,ఏసు,దేగల రాజు. , గజ్జల సత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా వైరా రవాణా శాఖ కార్యాలయం పై ఏసీబీ అధికారుల దాడులు

అక్షర కలం/ వైరా:

వైరా, ఇటుక వ్యాపారి వద్దనుండి నగదు డిమాండ్ చేయడంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు వీడియో రికార్డింగ్. వాయిస్ రికార్డ్ చేసి రవాణా శాఖ కార్యాలయానికి నగదు పంపిన ఏసీబీ అధికారులు రవాణా శాఖ కార్యాలయంలో ఎం వి ఐ వరప్రసాద్ కు మధ్యవర్తిగా




పనిచేస్తున్న శేఖర్ అనే వ్యక్తి కి డబ్బులు ఇచ్చిన ఇటుకల వ్యాపారి డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు ఎం వి ఐ వరప్రసాద్ మరియు శేఖర్ పై కేసు నమోదు ఖమ్మంలోని వరప్రసాద్ ఇంటిలోను ఏసీబీ అధికారుల తనిఖీలు వరప్రసాద్ వద్ద అనాధికారికంగా ఓ ఏజెంట్ వద్ద నుండి తీసుకున్న 50000 నగదు స్వాధీనం వరంగల్ మెజిస్ట్రేట్ ముందుకు తరలింపు

# ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా మరియు వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు.మొదటగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల (ల్యాబ్), ఇన్‌పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవుట్‌పేషెంట్ వార్డులో ఉన్న ఒక బాలుడితో మాట్లాడి, కుక్క కాటు టీకా కోసం వచ్చినట్లు తెలుసుకుని, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారో,







అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో కారణాలను ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు, వెంటనే మెడికల్ అధికారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం (అప్రాన్) ధరించకపోవడాన్ని గమనించి, విధి సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సిబ్బంది డిప్యూటేషన్‌పై అధిక సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలిస్తూ, ఇటీవల జరిగిన ఇంగ్లీష్ పరీక్షపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, రాబోయే గణిత పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, సులభ పాఠాలను పునరావృతం చేయిస్తూ విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు.విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. మెనూలో ఉన్న కొన్ని పదార్థాలు లేకపోవడంపై కారణాలు అడిగి తెలుసుకుని, వడ్డించిన ఆహారాన్ని తిని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలంటే మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు.స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలంలో కూరగాయలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తాజా, నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మెనూలో ఉన్న బీట్‌రూట్, పాలకూర అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు గురించి విచారించి, ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్‌ను శుభ్రత పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు . విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు క్రమబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు వారికి సమగ్ర మార్గదర్శనం అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సమయానుకూలంగా వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని, టీకాలు మరియు అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించేలా అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ యూనిఫాం నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లా సాధన లక్ష్యంగా చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## 94 గ్రామాలలో వంద రోజుల పాటు ప్రత్యేక టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం

## ప్రపంచ టీబి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :




టీబీ రహిత జిల్లాగా ఖమ్మంను తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలాజీ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 100 రోజుల వ్యవధిలో హై రిస్క్ ఉన్న 94 గ్రామాలలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టి అనుమానితులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షల ద్వారా టీబీ వ్యాధి నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. టీబీ వ్యాధి నిర్ధారణ జరిగిన ప్రతి ఒక్కరికి వెంటనే చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. టీబీ ని గుర్తించి, చికిత్స అందించాలని అన్నారు. జాతీయ టీబీ కార్యక్రమం క్రింద గతంలో అనేక స్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలో అమలు చేశామని అన్నారు.ప్రస్తుతం జరిగే స్క్రీనింగ్ మరింత మెరుగ్గా జరగాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఈ స్క్రీనింగ్ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ, కార్పోరేషన్, పంచాయతీ పాలక వర్గాలు భాగస్వామ్యం కావాలని అన్నారు. పోలియో తరహాలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం విస్తృతంగా జరగాలని అన్నారు. 94 గ్రామాలలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి టీబీ స్క్రీనింగ్ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చే టీబీ కేసులను ఏఐ ద్వారా విశ్లేషించి 94 హైరిస్క్ గ్రామాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ గ్రామాలలో స్క్రీనింగ్ విజయవంతం చేయడం ద్వారా టీబీనీ నిరోధించవచ్చని అన్నారు.టీబీ రహిత ఖమ్మం జిల్లా సాధన లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం ఇంటింటికీ చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ పర్యవేక్షణకు నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. టీబీ వ్యాధిపట్ల ఎటువంటి భయాందోళనలు ఉండాల్సిన అవసరం లేదని, దీనిని మనం నివారించవచ్చని, వ్యాధి వ్యాప్తి చెందినప్పటికి సరైన చికిత్సతో నయం చేసుకోవచ్చని అన్నారు.టీబీ వ్యాధి వ్యాప్తి చెందితే వెంటనే చికిత్స అందించాలని, బయటకు చెప్పకుండా ఆలస్యం చేస్తే పరిస్థితి ఆందోళనకర పరిస్థితికి చేరుకుంటుందని అన్నారు. పోలియో తరహాలో టీబీ ని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు. టీబి నిరోధకంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచిన వైద్యారోగ్య శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ టీబీ వ్యాధికి ప్రస్తుతం భయపడాల్సిన అవసరం లేదని, టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. టిబి చికిత్సకు సంబంధించిన మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, వైద్యుల సూచనల మేరకు మందుల కోర్సు పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వాడాలని అన్నారు. టీబీ రహితంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని, దీని సాధన కోసం అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, వైద్యులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డ్రగ్స్ అసోసియేషన్ వారు అందించిన నిక్షయ మిత్ర న్యూట్రీషన్ కిట్లను రోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డా. సుబ్బారావు, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం చిత్రపటం ఎదుట నివాళ్లు ఆర్పిస్తున్న ఐద్వా నేతలు

## మహిళలను మభ్యపుచ్చుతున్న రాష్ట్రప్రభుత్వం

## నిధులు కేటాయించకుండా లక్షాధికారులను ఎలా చేస్తారు - ఐద్వా

అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లిః తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మభ్యపుచ్చుతుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి లు విమర్శించారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జనరల్ బాడీ సమావేశం మూడు అరుణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మెరుగు రమణ, కొండబోయిన ఉమావతి లు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే మహిళలు లక్ష అధికారులను చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుందన్నారు. అధికారంలోకి వచ్చాకా ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళలకు రూ.2500, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని, మహిళ స్వయం సంఘాల ద్వారా స్వయం ఉపాధి కల్పించి రూ.లక్షాధికారులుగా చేస్తామన్నసీఎం రేవంత్ రెడ్డి హామీని



అమలు చేయడం మరిచారన్నారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించకుండా మహిళలను రూ. లక్ష అధికారులను చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతంలో పనులు దొరకక పేదలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఉపాధి హామీ పనులలో షరతులు విధించడంతో వ్యవసాయ రంగంలో పనులు దొరకక ఉపాధీ పనులు చేయక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్ యుద్ధం తో గ్యాస్, ఆయిల్ ఇతర నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ధరల నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. ఎన్నికల హామీల అమలుకు మహిళా స్వయం ఉపాధికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ఉసిరికాయలపల్లి నూతన గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు ముత్తబోయిన లింగమ్మ, తేజావత్ ప్రమీల, సహాయ కార్యదర్శి మూడు అరుణ, ఉపాధ్యక్షులుగా దాసరి మంగమ్మ, కోశాధికారిగా బానోత్ సరోజిని, కమిటీ సభ్యులుగా పచ్చిపాల రాజమ్మ, దాసరి అరుణ, తొట్టి సుశీల, మారుతి కంసల్య, పసుపునుటి మహాలక్ష్మి, లింగమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు అమరజీవి మల్లు స్వరాజ్యం గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## తెలంగాణలో ఫార్మా సెజ్‌లకు ప్రాధాన్యం

### దేశంలో 15 ఎస్ఈజెడ్‌లు..అందులో రెండు తెలంగాణలోనే



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

దేశంలో ఔషధ రంగ అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక మండలులు (ఎస్ఈజెడ్‌లు/సెజ్‌లు) కీలకంగా మారుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

**తెలంగాణకు రెండు ఫార్మా సెజ్‌లు**

దేశవ్యాప్తంగా ప్రస్తుతం 15 ఫార్మా ఎస్ఈజెడ్‌లు నోటిఫై అయ్యాయని కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఫార్మా రంగ అభివృద్ధికి ఇవి కీలకంగా మారుతున్నాయి. ఈ సెజ్‌లలో మొత్తం 56 ఔషధ యూనిట్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అదనంగా దేశంలోని ఇతర ఎస్ఈజెడ్‌లలో ఫార్మా, బయోటెక్ రంగాలకు చెందిన 116 యూనిట్లు పనిచేస్తున్నాయి.

**పోలెపల్లి, లింగోజిగూడెం సెజ్‌లు కీలకం**

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలెపల్లి గ్రామంలో టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో 101.17 హెక్టార్లలో ఫార్మా ఫార్ములేషన్ ఎస్ఈజెడ్ 2007లో ఏర్పాటు చేశారు. ఇందులో 14 యూనిట్లు పనిచేస్తున్నాయి. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెంలో డివిస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో 50.946 హెక్టార్లలో మరో ఫార్మా సెజ్ 2019లో నోటిఫై అయింది. ఇందులో ఒక యూనిట్ కార్యకలాపాలు కొనసాగిస్తోంది.

**ప్రైవేటు పెట్టుబడులతో ఎస్ఈజెడ్‌ల ఏర్పాటు**

ఎస్ఈజెడ్ చట్టం–2005, నిబంధనలు–2006 ప్రకారం ఈ సెజ్‌లు ప్రధానంగా ప్రైవేటు పెట్టుబడుల ఆధారంగా ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా వ్యక్తులు కూడా ఎస్ఈజెడ్‌లను స్థాపించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సిఫార్సుల మేరకు బోర్డ్ ఆఫ్ అప్రూవల్ ప్రతిపాదనలను పరిశీలిస్తుందని వివరించారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

### ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్..





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడం, డ్రగ్స్ బారిన పడిన వ్యక్తిని విముక్తి కలిగించడమే లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ శాఖ, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్ రావుల, ఐఖీా డీఎఫ్ఓ సిధార్ద్ విక్రమ్ సింగ్ ఆధ్వర్యంలో నగరంలోని గాంధీచౌక్ సెంటర్ లో గోల్డ్ మార్చంట్ అసోసియేషన్, స్థానిక ప్రజలకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, డ్రగ్స్?ను విక్రయించినా, రవాణా చేసినా, వినియోగించినా వెంటనే పోలీసులకు, 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.డ్రగ్స్ తో యువతను చెడు మార్గంలోకి మళ్లించి, వారి భవిష్యత్తును నాశనం చేస్తాయని,ఈ వ్యసనం వల్ల నేరాలు, సామాజిక అశాంతి పెరిగి, సమాజ ప్రగతి కుంటుపడుతుందన్నారు.కార్యక్రమంలో యంఇవో శైలజ లక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి సభ.

**అక్షర కలం / ఇల్లందు.**



ఇల్లందు పట్టణంలోని బిల్డింగ్ వర్కర్స్ అడ్డా పై సిఐటియు ఆధ్వర్యంలో భగత్ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం సమయంలో భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్ లు నాటి బ్రిటిష్ పార్లమెంట్ పై పొగ బాంబు వేసి నిరసన తెలిపినందుకు నాటి బ్రిటిష్ పాలకులు ఉరిశిక్ష విధించారని,ఉరి తీసే సమయంలో భగత్ సింగ్ తన చివరి కోరిక గ మార్క్సిస్టు సిద్ధాంత పుస్తకం చదవాలనే కోరిక వెలిబుచ్చి పుస్తకం చదివాక ఉరికంబాన్ని ముద్దాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అనీ నినదించారని నవి తెలిపారు. సామ్రాజ్య వాద దేశమైన అమెరికా ఇజ్రాయెల్ ను పురికొల్పి ఇరాక్ పై యుద్ధం చేస్తున్నదని మన ప్రధాని మోడీ ఇజ్రాయిల్ కు వెళ్లి వచ్చాకే యుద్ధం ప్రారంభమైందని అన్నారు.

# ప్రాణాల అంచున నిలిచిన తల్లి , శిశువు

## యశోద" మలక్పేట్ వైద్యుల సమయోచిత చికిత్సతో ఇరువురి ప్రాణాలూ సురక్షితం..



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం,ప్రాణాలకు ముప్పుగా మారే అత్యంత క్లిష్ట గర్భధారణను విజయవంతంగా నిర్వహించి, ముందుగానే జన్మించిన శిశువును సైతం సురక్షితంగా కాపాడిన ఘటన వైద్య రంగంలో విశేషంగా నిలిచింది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గర్భిణి, అలాగే పుట్టిన వెంటనే శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొన్న ప్రీటర్మ్ శిశువును యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ,మలక్పేట్ వైద్యులు తమ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికతతో కాపాడారు. 32 ఏళ్ల గర్భిణికి బైకోర్నుయేట్ యూటరస్, షార్ట్ సర్విక్స్, మధుమేహం, థైరాయిడ్, రక్తహీనత వంటి అనేక క్లిష్ట సమస్యలు ఉండటంతో పాటు గతంలో గర్భధారణలో ఇబ్బందులు ఎదురైన చరిత్ర ఉండటంతో ఈ కేసు వైద్యులకు సవాలుగా మారింది. గర్భస్రావం లేదా ముందస్తు ప్రసవం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, డా. జ్యోత్స్న ఆధ్వర్యంలోని వైద్య బృందం సమయానికి స్పందించి అత్యాధునిక లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అలాగే బ్లాడర్ డిసెక్షన్, సిస్టోస్కోపీ, యూరెటరోస్కోపీ వంటి ప్రక్రియలను కూడా సమర్థవంతంగా పూర్తి చేశారు. రోగిలో ఉన్న రక్తహీనతను తగ్గించేందుకు రక్తం ఎక్కించడంతో పాటు, నిరంతర ఫీటల్ మానిటరింగ్ ద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. తరువాత 34 వారాల్లో గర్భిణికి ఫీటల్ డిస్ట్రెస్ ఏర్పడటంతో అత్యవసర సిజేరియన్ ద్వారా శిశువును ప్రసవించారు. 2.13 కిలోల బరువుతో జన్మించిన శిశువుకు పుట్టిన వెంటనే శ్వాస సమస్యలు తలెత్తడంతో చీ×జఖ (ఎన్ ఐసియు) లో చేర్పించి ప్రత్యేక చికిత్స అందించారు. డా. సత్యప్రియ సాహూ పర్యవేక్షణలో శిశువుకు బ్రూూా (సీపీఏపీ) ద్వారా శ్వాస సహాయం, జాండీస్‌కు ఫోటోథెరపీ, హైపోకాల్సీమియాకు మందులు అందించడంతో శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. కేవలం 38 గంటల్లోనే శ్వాస సమస్య తగ్గిపోవడం, క్రమంగా తల్లిపాలను స్వీకరించడం ప్రారంభించడం, ఎటువంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించకపోవడం వైద్యులను ఆనందానికి గురి చేసింది. చికిత్స అనంతరం తల్లి, శిశువు ఇద్దరినీ స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డా. జ్యోత్స్న మాట్లాడుతూ, "ఇలాంటి క్లిష్ట గర్భధారణలను సమయానికి గుర్తించి సరైన శస్త్రచికిత్స చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు" అన్నారు. డా. సత్యప్రియ సాహూ మాట్లాడుతూ, "ప్రీటర్మ్ శిశువులకు తక్షణమే సరైన చికిత్స అందిస్తే ప్రమాదాలను అధిగమించవచ్చు" అని తెలిపారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన ప్రకారం, అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, సమన్వయంతో కూడిన చికిత్స విధానాల వల్ల ఇలాంటి క్లిష్ట కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను పరిశీలించిన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్.

**అక్షర కలం / ఇల్లందు.**



ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ పట్టణంలోని రెండో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను పరిశీలించారు. లబ్ధిదారుడు సమ్మయ్య ఇందిరమ్మ ఇంటి వద్ద దగ్గరుండి స్లాబు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మునిసిపల్ చైర్ పర్సన్ దొడ్డ క్రీడమిత్ర డానియల్ పలు సూచనలు చేశారు. ఈ వార్డులో 18 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, కేవలం నాలుగు మాత్రమే స్లాబ్ దశకు వచ్చాయని, మంజూరైన మిగతా 14 ఇందిరమ్మ ఇళ్ళను త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని, పేదింటి వారి సొంత ఇంటికలను నేరువేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించరాదని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఇందిరమ్మ గృహాలను పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకోవాలన్నారు. మీ కుటుంబంతో సంతోషంగా నివసించాలని కోరారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిజమైన అర్హులైన పేదవారు ఇల్లు లేకుండా ఉండరాదనే లక్ష్యంతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన అర్హులైన పేదవారికి మూడో విడతగా ఏప్రిల్ నెలలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారని చైర్ పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్ తెలిపారు. అనంతరం ముస్లిం సోదరుల అభ్యర్థన మేరకు ముస్లింలకు కేటాయించిన మూడు ఎకరాల ఏడు గంటల స్మశాన వాటిక స్థలాన్ని చైర్ పర్సన్ కిరణమిత్ర డానియల్ పరిశీలించారు.ఆక్రమణకు గురైతే స్థానిక ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసి ఆక్రమణ లో తొలగిస్తామని, వార్డు కౌన్సిలర్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆక్రమణకు గురికాకుండా ప్రహరీ గోడను సైతం నిర్మిస్తామని చైర్మన్ పేర్కొన్నారు. త్వరలోనే స్మశాన వాటికలోని పిచ్చి చెట్లను,చెత్త చదారాన్ని తొలగిస్తామని చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ పేర్కొన్నారు. రెండో వార్డులో మొత్తం 9 ఎకరాల 20 గుంటల స్థలాన్ని స్మశాన వాటిక సంబంధించి హిందువులకు, క్రిస్టియన్లకు, ముస్లింలకు ప్రభుత్వం నిబంధన మేరకు కేటాయించిందని, 9 ఎకరాల 20 కుంటల స్థలంలో ఎవరైతే ఆక్రమణకు పాల్పడి ఉంటారో వాటిని చట్టబద్ధంగా తొలగిస్తామని ఇల్లందు మునిసిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఒకటో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షేక్ సైదా మియ, అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రెసిడెంట్ షేక్ సలీం, నాని,బిలకంటి పద్మ, తుపాకుల సైదులు, చంటి, మిత్ర, బాబి, సంపత్, సామ్ కొమ్ముల,దళితరత్న మేకల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## టీవీ5 హిందూ ధర్మ పంచాంగ పుస్తకం ఆవిష్కరించిన డీఎస్పీ

**అక్షర కలం/పినపాక.**

మణుగూరు లోని డీఎస్పీ కార్యాలయం లో టీవీ 5 హిందూ ధర్మ పంచాంగ పుస్తకాన్ని మంగళవారం డిఎస్పీ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచారణ నడుమ ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం ఉగాది నుండి మొదలవు తుందని తెలుగు సంస్కృతిని అందరికి తెలిసేలా ప్రతి సంవత్సరం పంచాంగ పుస్తకం ప్రింట్ చేసి తెలుగు ప్రజలకు అందిస్తున్న టీవీ5 యాజమా న్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నిత్యం ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న టీవీ5 కి ధన్యవా దాలు తెలిపారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధి లా టీవీ 5 టీమ్ పని



చేస్తుందని,ప్రజల్లో ఆధ్యాత్మికంగాచైతన్యం రావాల ని, టీవీ 5 యాజమాన్యం కృషి చేస్తుందని తెలిపారు.అంతేకా కుండా మన వాళ్ళు జనవరి 1 నూతన సంవత్సర వేడుకలు చేసుకోవడం అలవాటు గా మారిందని,అసలు నూతన సంవత్సరం ఉగాది నుండి మొదలవుతుంది అని ప్రజలు ఇది గమనించాలని అన్నారు.. మానవ జీవితాలకు అర్థం తెలిసేలా ఉగాది పచ్చడి తో షడ్రుచులు సమ్మేళనం నిదర్శనం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ టీవీ5 ప్రతినిధి జొన్నలగడ్డ వెంకటేశ్వ రరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కృష్ణ మోహన్, సీనియర్ జర్నలిస్టులు పుసులూరి శ్రీనివాస్,ప్రసాద్, విత్తనాల శ్రీనివాస్ మరియు హిందూ ప్రచార సమితి నాయకులు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## సమితి మహిళా సభ్యుల ను అభినందించిన ఐటిడిఏ. పిఓ. బి.రాహుల్,

**అక్షర కలం /భద్రాచలం**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై ఉన్న మక్కువతో కష్టపడి చదివి ఎంబీబీఎస్ చదువుతూ తన కలలను నిజం చేసుకునేందుకు కృషి చేస్తున్న వికె.సింధు,కు మహిళా సమితి ఆధ్వర్యంలో ల్యాప్టాప్ అందజేయడంచాలాసంతోషకరమని ఈ సందర్భంగా సమితి మహిళా సభ్యులనుఅభినందిస్తున్నట్లుఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం నాడు తన ఛాంబర్ లోమహిళాసమితిసభ్యులు పీవో చేతులు మీదుగా వికె సింధు తల్లిదండ్రులు వెంకటలక్ష్మి మరియు బాబు లకు లాప్టాప్ నుఅందించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆమె చదువుపైఉన్నఆసక్తిఎంతోగొప్పదని.మహిళా సమితి సభ్యులు బాలిక యొక్క కూతుహలాన్ని చదువుపై ఉన్న ఆసక్తిని గమనించి లాప్టాప్ ను అందించడానికి ముందుకువచ్చారని ఆయనఅన్నారు.లాప్టాప్అందించడం ద్వారా ఆమెకు చదువులో మరింత సౌలభ్యం కలుగుతుందని, ప్రస్తుతం మెడికల్ విద్యలో డిజిటల్ సదుపాయాలు చాలా ముఖ్యమని, ఈ ల్యాప్టాప్ ద్వారా ఆమె ఆన్లైన్ క్లాసులు మెసేజ్ చేయడానికి సులభం అవుతుందని, భద్రాచలం మనిలా సమితి చేస్తున్న ఇటువంటి సేవలు చాలా అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరి ఎంతోమందిపేదవిద్యార్థినివిద్యార్థు లకుఆదర్శంగానిలు స్తాయని అన్నారు.పేద విద్యార్థులకు విద్యలోసహాయం చేయడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని,ఈ విద్యార్థిని భవిష్యత్తులో మంచి డాక్టర్ గా ఎదగాలని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.సమితి సభ్యులందరి సేవా భావం మరింత విస్తరించాలని కోరుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు సమాజంలోమార్పులుతీసుకువస్తాయని,ఈ సహాయం ఆమె జీవితంలో ఒకముఖ్యమైనమలుపుగానిలుస్తుందనిఆయనఅన్నారు.ఈకార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,బి ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ జి,కార్యదర్శి మాధవి మురళీకృష్ణ,సుభాషిని చంగల్ రావు మరియు సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955